6



**లక్షలాది మంది సమక్షంలో పోప్ అంత్యక్రియలు...**

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -54 ఆదివారం 27 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# యువ నాయకత్వం రావాలి...!

## భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్






- విద్వేష రాజకీయాలకు
- ప్రేమతోనే మా సమాధానం
- యువత రాజకీయాల్లోకి రావాలి
- అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది

**హైదరాబాద్,ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** విద్వేష రాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు. హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మే.. మహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

మిగతా 2లో.

## సామాజిక న్యాయం పారదర్శక పాలన



- రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్,
- యువతకు నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ, ఉద్యోగాలు
- మహిళా సాధికారతకు ప్రాధాన్యం,
- కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యం
- విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యత
- భారత్ సమ్మిట్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో.

# సరిహద్దుల్లో టెన్షన్..

- దాక్కోవడానికి బంకర్లను సిద్ధం చేసుకుంటున్న ప్రజలు
- పహల్గామ్ ఉగ్రదాడితో భారత్-పాక్ సరిహద్దుల్లో పెరిగిన ఉద్రిక్తత
- బంకర్లను శుభ్రం చేసుకుంటున్న సరిహద్దు ప్రజలు
- పంట కోతలు త్వరగా ముగించి, భద్రతకు ఏర్పాట్లు
- ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ప్రజల విజ్ఞప్తి



**ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** పహల్గామ్ ఉగ్రదాడి ఘటన భారత్–పాకిస్థాన్ సరిహద్దు గ్రామాల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మళ్లీ రాజుకోవడంతో, సరిహద్దు ప్రజలు భయాందోళనలతో బిక్కుబిక్కుమంటున్నారు. ఎప్పుడేం జరుగుతుందోనన్న భయంతో తమను తాము రక్షించుకునేందుకు ప్రభుత్వ నిర్మిత బంకర్లలో తలదాచుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 2021లో ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత కొంతకాలం ప్రశాంతంగా గడిచిందని,మిగతాది 2లో...



# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్..

## 38 మంది నక్సలైట్లు మృతి?

**బీజాపూర్ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** %తెలంగాణ–చత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా ధర్మ తాళ్లగుడెం పరిధిలోని కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో 38 మంది మావోయిస్టులు మృతిచెందినట్టు సమాచారం. గతవారం రోజులుగా కర్రెగుట్టలే లక్ష్యంగా భద్రతా దళాలుమిగతాది 2లో...

# దారులన్నీ ఎల్కతుర్తికే ...

## - గులాబీమయమైన ఓరుగల్లు - రజతోత్సవ సభకు సిద్ధమైన ఎల్కతుర్తి - భారీగా ఏర్పాట్లు

**వరంగల్,:ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ నగరం గులబీమయంగా మారింది.ఎక్కడ చూసినా గులాబీ జెండాలు రెపరెపలాడుతున్నాయి. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 14 ఏళ్ల పాటు– సుదీర్ఘంగా పోరాటం చేసి.. ఎన్ని అవమానాలు ఎదురైనా.. ఉద్యమమే ఊపిరిగా.. రాష్ట్రాన్ని సాధించుకోవాలన్న కసితో పోరాడి చివరకు తెలంగాణ రాష్ట్ర సమితి అనుకున్నది సాధించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27వ తేదీన కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. ఈ గులాబీ పార్టీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఇక, 2022లో టీఆర్ఎస్‌ను కేసీఆర్.. భారత రాష్ట్ర సమితిగా మార్చారు.

మిగతా 2లో.



## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు




2లో.

## మాజీ ఇఎన్‌సి హరిరామ్ ఇండ్లపై ఎసిబి సోదాలు



2లో.

# కెసిఆర్‌ను జైలులో వేస్తామన్న రేవంత్ రెడ్డి ఎందుకు గమ్మున ఉన్నారు?



**ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వరం అవినీతిపై ఆరా తీస్తాం, కెసిఆర్‌ను జైలులో వేస్తామని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు గమ్మున ఉన్నారని బిజెపి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రశ్నించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రం ఫండింగ్ ఇవ్వడం లేదని, నేషనల్ ప్రాజెక్టుగా గుర్తించడం లేదని అనేక సార్లు కేటీఆర్ బీజేపీపై బురదజల్లే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ ఆమోదం అవ్వకముందే ప్రాజెక్టు మొదలుపెట్టి, నచ్చినట్టు ప్రాజెక్టు ప్లానింగ్‌లో, నిర్మాణ ప్రదేశాలలో, ప్రణాళికలలో మార్పులు చేసి, కాళేశ్వరం ప్రాజెక్టుని ఆదరాబాదరాగా కట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. 2018 ఎన్నికల కోసమని దాదాపు లక్ష కోట్లపైన కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని, ప్రాజెక్టు వ్యయం పెంచే ప్రయత్నం చేసినట్లు ఆయన ఆరోపించారు. ఇన్ని అవకతవకలు జరిగినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారని, అధికారంలోకి రాగానే చర్యలు ఉంటాయని చెప్పి ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. కెసిఆర్‌కు ఆయన కుటుంబం నుంచి ముప్పు ఉందని అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అందుకే గత కొన్నేళ్లుగా కెసిఆర్ ఫామ్‌హౌస్‌లో ఉంటున్నారని తెలిపారు. అందరు ఒకే దగ్గర ఉంటే తనకు అపాయం అని భావించి దూరంగా ఉంటున్నారని తెలిపారు.

# రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చరిత్ర

- నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక
- భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు
- 25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా
- కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి
- కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కెటిఆర్




2లో.

# దారులన్నీ ఎల్కతుర్తికే ...

ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్న ఈ కారు పార్టీ ఆవిర్భవించి 27 నాటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో రజతోత్సవ సభను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో ఆదివారం నిర్వహించబోతున్నారు. ఈ రజతోత్సవ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కారు పార్టీ.. తన బలం, బలగాన్ని అధికార పార్టీకి మాత్రమే కాకుండా దేశమంతా మరోసారి చూపించాడానికి సిద్ధమైంది. ఇందు కోసం 1,213 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మరో 154 ఎకరాల్లో ప్రధాన వేదికను సిద్ధం చేశారు. సుమారు 500 మంది ముఖ్య నేతలు కూర్చునేలా భారీ వేదికను తయారు చేశారు. అలాగే, వాహనాల పార్కింగ్ కోసం 1,059 ఎకరాల్లో విశాలమైన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ కేటాయించింది. అలాగే, సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు- చేశారు. సుమారు 10 లక్షల వాటర్ బాటిల్స్, 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు-, 6 అంబులెన్స్‌లు, 12 వైద్య శిబిరాలు, 1,200 తాత్కాలిక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు- చేశారు. ఇక, పార్కింగ్ కోసం 2,000 మంది వాలంటీ-ర్లు నిరంతరం విధులు నిర్వహించనున్నారు. అంతేకాదు.. విద్యుత్ సమస్య రాకుండా 250 జనరేటర్లను ఏర్పాటు- చేశారు. ఇక, ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలి రానున్నారని పార్టీ నేతలు తెలియజేస్తున్నారు. అందుకు తగ్గట్టు-గానే.. 3000 ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకుంది. ఈ బస్సులే కాకుండా.. డీసీఎంలు, ట్రాక్టర్లు, కార్లు, వ్యాన్లు ఇలా వేల సంఖ్యలో ప్రైవేట్ ట్రావెల్స్‌లతో జనాలను వరంగల్ సభకు తరలించనున్నారు.అయితే, చాలా రోజులుగా ఫామ్ హౌస్ కే పరిమితమైన గులాబీ దళపతి కేసీఆర్ చేయబోయే ప్రసంగం గురించి రాష్ట్ర ప్రజలు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన, పథకాల అమలు, కాంగ్రెస్ నేతల విమర్శలు ఇలా అన్నింటిపై ఆయన ఎలా రియాక్ట్ అవుతారోనని అందరు ఎదురు చూస్తున్నారు. రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేసేలా, భవిష్యత్తులో పార్టీ అనుసరించాల్సిన ప్రణాళికలను కూడా ఇదే వేదిక నుంచి కేసీఆర్ వివరించే అవకాశం ఉందని సమాచారం.

# సరిహద్దుల్లో టెన్షన్..

(మొదటి పేజి తరువాయి)

అయితే ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడితో పరిస్థితులు మళ్లీ మొదటికి వచ్చాయని స్థానికులు వాపోతున్నారు. గతంలో తరచూ వినిపించే 'కాల్పుల విరమణ' హెచ్చరికలు మళ్లీ మొదలయ్యాయని వారు చెబుతున్నారు.సరిహద్దుల నుంచి ఊహించని విధంగా కాల్పులు లేదా షెల్లింగ్ జరిగితే తలదాచుకునేందుకు వీలుగా, కొన్నేళ్లుగా ప్రభుత్వం నిర్మించిన బంకర్లను శుభ్రపరిచి సిద్ధంగా ఉంచుకుంటున్నారు. "ఉద్రిక్తతల నడుమ బతుకుతున్నాం. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం. మమ్మల్ని మేము రక్షించుకోవడానికే ఈ బంకర్లను సిద్ధం చేసుకుంటున్నాం. పహల్గామ్ లాంటి దాడులను సహించబోం. ఉగ్రవాదులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి" అని ఓ గ్రామ మాజీ సర్పంచ్ బల్బీర్ కౌర్ తెలిపారు.ప్రస్తుతం సరిహద్దు ప్రాంతాల్లో గోధుమ పంట కోతలు జరుగుతున్నాయి. పురుషులు పంట పనుల్లో నిమగ్నమవ్వగా, మహిళలు బంకర్లను శుభ్రం చేసి, నివాసయోగ్యంగా మార్చే పనుల్లో నిమగ్నమయ్యారు. "మేం ఆయుధాలు లేని సైనికులం. శత్రువులను ఎదుర్కోవడానికి ఎల్లప్పుడూ సిద్ధమే. ఉగ్రదాడికి పాల్పడిన పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలి" అని సరిహద్దు వాసులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉగ్రవాదంపై తీసుకునే ఎటువంటి చర్యలకైనా తాము కట్టుబడి ఉంటామని వారు స్పష్టం చేస్తున్నారు.

సరిహద్దు ప్రజల భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం 2017లోనే పలు జిల్లాల్లో సుమారు 14,460 బంకర్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. ఆ తర్వాత మరో 4 వేల బంకర్ల ఏర్పాటుకు కూడా నిర్ణయం తీసుకుంది. ఈ బంకర్లే ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల్లో ప్రజలకు రక్షణ కవచాలుగా నిలుస్తున్నాయి.

# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్..

(మొదటి పేజి తరువాయి)

ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. సుమారు 5,500 మందితో డీఆర్జీ బస్తర్ ఫైటర్ కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్ సైనికులు భారీ కూంబింగ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఈరోజు జరిగిన ఎదురు కాల్పుల్లో సుమారు 38 మంది నక్సలైట్లు మృతిచెందినట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య ఇంకా భారీగా పెరిగే అవకాశం ఉందని సమాచారం. కానీ, మావోల మృతిపై ఇప్పటివరకు అధికారులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కాగా, కర్రెగుట్టల కూంబింగ్ కొనసాగుతున్న వేళ శుక్రవారం మధ్యాహ్నం బస్తర్ మావోయిస్టుల ఇంచార్జ్ పేరిట లేఖ ఒకటి విడుదలైంది. ఆ లేఖలో ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపి వేయాలని, తాము శాంతి చర్చలకు సిద్ధమని కేంద్రంతో పాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు మావోలు విజ్ఞప్తి చేశారు.

# సామాజిక న్యాయం, పారదర్శక పాలన

**హైదరాబాద్,:ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయానికి పెద్దపీట వేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధరతో పాటు, వరి క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని, దీనివల్ల రైతులు లాభాలు ఆర్జిస్తున్నారని చెప్పారు. రైతు బీమాతో పాటు పంటల బీమా ద్వారా కూడా కర్షకులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. యువత విద్య, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించామని, నైపుణ్యాలు లేని యువత కోసం 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ప్రారంభించామని తెలిపారు. తాము బాధ్యతలు స్వీకరించిన తొలి ఏడాదిలోనే 60,000 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఐదు లక్షల మంది యువతకు లబ్ధి చేకూరేలా 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించామని వివరించారు.తెలంగాణ సంస్కృతిలో మహిళలకు సమానత్వం, గౌరవం ఇస్తామని సీఎం ఉద్ఘాటించారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుషులతో సమానంగా మహిళలు పోరాడారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వానికి మహిళలు అత్యంత ముఖ్యమని, రాష్ట్రంలో 67 లక్షల మంది సభ్యులతో మహిళా స్వయం సహాయక సంఘాలు బలంగా ఉన్నాయని తెలిపారు. కోటి మంది మహిళలను విజయవంతమైన వ్యాపారవేత్తలుగా, కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. సౌర విద్యుత్ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకుల యాజమాన్యాన్ని మహిళలకు అప్పగించామని, ప్రీమియం రిటైల్ అవుట్‌లెట్లలో వారికి దుకాణాలు కేటాయించామని చెప్పారు. మహిళల సౌర విద్యుత్ కంపెనీల నుంచి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు డిస్కంలు ఒప్పందాలు చేసుకున్నాయని, 600 బస్సుల నిర్వహణ బాధ్యత మహిళలకే ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి ఏడాదిలోనే 4.50 లక్షల కుటుంబాలకు రూ.22,000 కోట్లు అందించామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం 15 నెలల్లో రూ.5,000 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. గ్యాస్ సిలిండర్‌పై రూ.500 రాయితీ ఇస్తున్నామని కూడా తెలిపారు.

దాదాపు వందేళ్ల తర్వాత కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ అని సీఎం గర్వంగా ప్రకటించారు. బీసీల సాధికారత తమ ప్రభుత్వ విధానమని, దళితుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ కోటా వర్గీకరణను అమలు చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో థర్డ్ జెండర్‌ను నియమించిన తొలి ప్రభుత్వం కూడా తమదేనని, వారిని ఇతర శాఖల్లోకి కూడా తీసుకుంటామని చెప్పారు. పారదర్శక పాలన కోసం ప్రతి వారం 'ప్రజావాణి' నిర్వహిస్తున్నామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని, దావోస్, అమెరికా, జపాన్ వంటి దేశాల్లో పర్యటించి రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, తద్వారా ప్రైవేట్ రంగంలో యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతినిధులు తెలంగాణ అభివృద్ధి గాథను, తమ దార్శనికతను, విజయాలను ప్రపంచానికి తెలియజేయాలని, 'తెలంగాణ రైజింగ్'కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.








# యువ నాయకత్వం రావాలి

## భారత్ సమ్మిట్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ




రాజకీయాల్లో తమ ప్రత్యర్థులు కోపం, ద్వేషంపై గుత్తాధిపత్యం కలిగి ఉన్నారని, ఆ విషయాల్లో వారితో తమ పార్టీ పోటీ పడలేకపోతోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, తాను నిన్ననే రావాల్సి ఉన్నా, కశ్మీర్‌కు వెళ్లడం వల్ల రాలేకపోయానని, అందుకు క్షమించాలని కోరారు.

దేశంలో ప్రస్తుతం ప్రతిపక్షాన్ని మాట్లాడనివ్వకుండా, అణచివేసే దూకుడు రాజకీయాలు కొనసాగుతున్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కొన్నేళ్ల క్రితం తమ పార్టీ పూర్తిగా ఒంటరిగా, రాజకీయంగా చిక్కుకుపోయినట్లు భావించామని ఆయన వెల్లడించారు. తమకు అందుబాటులో ఉన్న మార్గాలన్నీ మూసుకుపోయాయని, మీడియా సహా ఏదీ తమకు అనుకూలంగా లేదని అన్నారు.

ఈ ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలోనే తమ పార్టీ చరిత్రను గుర్తుచేసుకుని, కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర (భారత్ జోడో యాత్ర) చేయాలని నిర్ణయించుకున్నట్లు రాహుల్ గాంధీ వివరించారు. తాను కశ్మీర్‌లో యాత్రను ముగించినట్లు గుర్తుచేశారు. ఈ పాదయాత్ర ద్వారా తాను ముఖ్యంగా రెండు విషయాలు నేర్చుకున్నానని ఆయన వెల్లడించారు."ప్రపంచవ్యాప్తంగా మా ప్రత్యర్థులు కోపం, భయం, ద్వేషంపై గుత్తాధిపత్యం కలిగి ఉన్నారు. ఆ విషయంలో వారితో పోటీ పడటం మా వల్ల కాదు. కోపం, భయం, ద్వేషం విషయంలో వారు ప్రతిసారీ మమ్మల్ని అధిగమిస్తారు, ఓడిస్తారు" అని రాహుల్ గాంధీ అన్నారు. ఈ నేపథ్యంలో తాము ఎక్కడ, ఎలా పని చేయాలనే అంశాలపై దృష్టి సారించినట్లు చెప్పారు. తమను తాము నిర్మించుకునే అవకాశం ఎక్కడ ఉందో ఆలోచించామని అన్నారు.



# రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చరిత్ర

**నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక**
**భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు**
**25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా**
**కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి**
**కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కెటిఆర్**

హైదరాబాద్,**:ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బొ÷-కబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్‌ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ



మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు-కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు-, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు- చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీ-ర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది.. రాష్ట్ర రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్,
**ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై పోలీసులు నమోదు చేసిన కేసులో ఫిర్యాదుదారైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను జూన్ 13వ తేదీకి వాయిందా వేసింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనకు వ్యతిరేకంగా నకిలీ వీడియోలను విడుదల చేశారని ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీశ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గతేడాది మే 25న వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ కేసును కొట్టేయాలని కోరుతూ కేటీఆర్, జగదీశ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ మౌసమీ భట్టాచార్య పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి కేటీఆర్, జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు చేయలేదని టివి రమణరావు తెలిపారు.రాజకీయ కక్షసాధింపులో భాగంగా నమోదైన కేసును కొట్టివేయాలని కోరిన న్యాయవాది రమణారావు కోరారు. వాదనలను విన్న న్యాయమూర్తి పోలీసులు, తీన్మార్ మల్లన్నకు నోటీసులు జారీ చేశారు, పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని వారిని ఆదేశిస్తూ విచారణ జూన్ 13కు వాయిదా వేసింది.

# మాజీ ఇఎన్‌సి హరిరామ్ ఇండ్లపై ఎసిబి సోదాలు

**హైదరాబాద్,:ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**



తెలంగాణలో మరోసారి ఎసి బి సోదాలు చేపట్టడం తీవ్ర కలకలం సృష్టించిం ది. ఇరిగేషన్ మాజీ ఈఎన్సీ హరిరాం ఇంటిపై ఏసీబీ అధికారులు శనివారం తెల్లవారుజాము నుంచి సోదాలు నిర్వహించారు. ఏక కాలంలో 14 చోట్ల ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టా రు. ఇరిగేషన్ మాజీ ఈఎన్‌సి హరిరాం ఇంట్లో ఎసిబి అధికారులు శనివారం తెల్లవారుజాము నుంచి సోదాలు నిర్వహించారు. హరిరాం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కీలకంగా వ్యవహరించారు. షేక్‌పేటలోని హరిరాం ఇంట్లో తనిఖీల్లో భారీగా ఆస్తిపత్రాలు అధికారులు స్వాధీనం చేసుకున్నా రు. మార్కుక్ మండలంలో 28 ఎకరాల వ్యవసా య భూమి,షేక్‌పేట్, కొండాపూర్‌లో విల్లాలు, శ్రీనగర్ కాలనీ, మాదాపూర్, నార్సింగిలో ఫ్లా ట్లు, అమరావతిలో వాణిజ్య సముదాయం, మ ర్కుక్ మండలంలో 28 ఎకరాల వ్యవసాయ భూమి, పటాన్ చెరువులో 20 గుంటల భూమి, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్‌లో రెండు ఇండిపెండెంట్ ఇళ్లు, గాజుల రామారంలో ఆరు ఎకరాల్లో ఫాంహౌజ్, కొత్తగూడెంలో నిర్మాణంలో ఉన్న ఇల్లు, కుత్బుల్లాపూర్, మిర్యాలగూడలో ఓపెన్ ప్లాట్ ఉన్నట్లు ఎసిబి అధికారులు గుర్తించారు.రెండు కార్లు, అందులో ఒకటి బిఎండబ్ల్యూ కారు ఉంది. మూడు బ్యాంక్ లాకర్లు ఉన్నట్లు ఎసిబి అధికారులు గుర్తించారు. ఆదాయానికి మించి అక్రమాస్తుల కేసులో భూక్యా హరిరాం నాయక్‌ను అరెస్టు చేసిన పోలీసులు నాంపల్లిలోని ఎసిబి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు హరిరాం నాయక్‌కు రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఈఎన్‌సిగా పనిచేసిన హరిరాం నాయక్ భారీగా ఆస్తులు కూడా బెట్టినట్లు ఎసిబి అధికారులకు తెలియడంతో సోదాలు నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో పలు లోపాలు ఉన్నా కూడా ఈఎన్‌సిలుగా వ్యవహరించిన వారు ఎలాంటి అభ్యంతరం తెలుపకుండా, మామూళ్లు తీసుకుని అనుమతులు ఇచ్చినట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణ లోపాలపై ఎన్‌డిఎస్‌ఏ రిపోర్టు ఇవ్వడంతో ఈ విషయాలు బయటపడ్డాయి. దీంతో ప్రాజెక్ట్ కోసం పనిచేసిన అధికారులు,ఈఎన్‌సిలపై ఎసిబి అధికారులు నజర్ పెట్టారు. ఈఎన్‌సి హరిరాం ఇంటిపై ఎసిబి అధికారులు దాడి చేయడంతో, ప్రాజెక్ట్‌లో కీలకంగా వ్యవహరించిన అధికారులు తమపై కూడా ఎసిబి అధికారులు దాడి చేస్తారని ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది.

# సత్తుపల్లి పట్టణ బంద్ విజయవంతం






**సత్తుపల్లి/ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**పహాల్గంలో జరిగిన ఉగ్రదాడి కి నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణ బంద్ విజయవంతం జరిగిందని
బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వి రమేష్, పుల్లారావు యాదవ్ లు అన్నారు. శనివారంసత్తుపల్లి మండల బిజెపి ఆధ్వర్యంలో సతుపల్లి పట్టణం బంద్ విజయవంతం గా జరిగిన సందర్భంగా వారు మాట్లాడుతూఇస్లామిక్ ఉగ్రవాదం పై ఉక్కుపాదం మోపుతామని వారికి సహకరించే గుంట నక్కలను కూడా వదలమని అన్నారు. సత్తుపల్లి పట్టణంలో నేడు జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణ బంద్ కి పిలుపునివ్వడం తో. సత్తుపల్లి వర్తక సంఘాలు కూడా బంద్ కు మద్దతు తెలుపుతూ స్వచ్ఛందంగా షాపులు మూసివేశారాని తెలిపారు.

ఈ బంద్ కి సహకరించిన సత్తుపల్లి పట్టణం లోని దుకాణదారులకు,ఉద్యోగస్తులకు ధన్యవాదాలు తెలియజేశామన్నారు. కాశ్మీర్ లో జరిగిన దాడిని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం వదిలిపెట్టదని ఉగ్రవాదం పై ఉక్కుపాదం మోపుతామని ఉగ్రవాదులకు సహకరించే పార్టీలను,వ్యక్తులను దేశం వదిలి పారిపోయేలా చేస్తామని ఆయన అన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్, పుల్లారావు యాదవ్ మాట్లాడుతూ ఈ దేశంలోని ఆర్టికల్ 370,ట్రిపుల్ తలాక్,వక్ఫ్ బోర్డు నియంత్రణ చట్టం వంటివి తెచ్చి ముస్లిం వర్గానికి మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయడమే లక్ష్యంగా జరిగిన ఈ ఉగ్రదాడిని ఖండిస్తున్నామని ఆయన అన్నారు. బంద్ కి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్,వేంసూర్ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు పర్శ రాంబాబు, కృష్ణయ్య, సత్తుపల్లి బిజెపి మండల కార్యదర్శి శాలి శివకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, మంద శివకృష్ణ యాదవ్, తెనాలి అశోక్ కుమార్,మెరుగు శేషగిరిరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగస్వామి, సుబ్రమణ్యం, కార్తీక్ యాదవ్, రాము. రేచర్ల చందు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం



**తల్లాడ/ఏప్రిల్26/జర్నలిస్ట్ వార్త):**తెలంగాణలో అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తల్లాడ మండలం నాయకులు కూచిపూడి వెంకటేశ్వర్లు అన్నారు. సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి, 2024-2026 సంవత్సరాల కాలానికి చెందిన టిడిపి లామినేటెట్ సభ్యత్వ కార్డులను, శనివారం తల్లాడ మండలం స్థానిక , సంబంధిత మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గ్రామ, వార్డ్అధ్యక్ష కార్యదర్శులకు అందజేయడం జరిగిందన్నారు. పోలింగ్ బూత్ ల వారిగా సభ్యత్వ కార్డ్ లు పాకింగ్ చేసామని, సభ్యత్వం నమోదుచేసుకున్న ప్రతి ఒక్కరికీ సభ్యత్వ కార్డ్ రెండు మూడు రోజుల్లో అదేవిధంగా చూస్తమన్నారు. టీ డి పి పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా బూత్ సాధికార కమిటీలను కూడా సాధ్యమైనంత త్వరలో నియమించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు ధూపాటి భద్రరాజు రావూరి రవి ప్రసాద్ శ్రీనివాసరాజు, ప్రసాద్ బాబు, కొమ్మినేని నరసింహారావు, సురేష్ తమ్మిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు.

## అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయండి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నర్సంపేట/ఏప్రిల్26( జర్నలిస్ట్ వార్త):**
అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులు ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా నర్సంపేట మునిసిపల్ పరిధిలో, ఖానాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా కొనసాగుతున్న రెండో దఫా గృహాల నిర్మాణాల కోసం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియను పరిశీలించారు.ఇళ్ల నమోదు చేసిన సమాచారాన్ని (డేటా), భౌతికం గా పరిశీలించారు. ఇళ్ల కేటాయింపుకు అర్హులేనా కదా అన్న విషయాన్ని డేటా ఆధారం గా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిర్వహిస్తున్న సర్వే విధానాన్ని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధల మేరకు అర్హుల గుర్తింపు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతో జరగాలన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు నియమించిన ప్రత్యేక అధికారి జాగ్రతతో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు.ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. ఈనెల 30 వరకు అర్హతల పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. భూమి విస్తీర్ణం 60 గజాలకు మించకూడదని అన్నారు. గతంలో బేస్మెంట్, పిల్లర్స్ కట్టిన వారు ఇందిరమ్మ పథకానికి అర్హులుకారనే విషయాన్ని గుర్తించాలనీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం నకు ఎంపికైనవారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ప్రొసీడింగ్స్ అందిన తర్వాతే నూతన ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసుకుని ప్రారంభించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ అధికారి గణపతి, నర్సంపేట మునిసిపల్ కమిషనర్ జోనా, తహసీల్దార్ రాజేష్,ప్రత్యేక అధికారులు, , వార్డ్ ఆఫీసర్లు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పహల్గమ్ ఉగ్ర దాడిని ఖండించండి

### - నర్సంపేట బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన -మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి



**నర్సంపేట/ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**
జమ్మూ కాశ్మీర్ లోని పల్గామ పర్యటక ప్రాంతంలో జరిగిన ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ శనివారం బి ఆర్ ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో మౌనం పాటించరు జరిగిన ఘటనను ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ మాట్లాడుతూ కేంద్ర హొంశాఖ వైఫల్యంతో ఈ ఘటన జరిగిందని నిగ వర్గాలు హెచ్చరించిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా ఉండటంవల్లే ఈ ప్రమాదం జరిగిందని దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హొంశాఖ మంత్రి రాజీనామా చేయాలని మృతి చెందిన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి అంతమొందిస్తామని బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి చెప్పుతూ రాజకీయ లబ్ధికే వాడుకుంటుంది తప్ప ఆచరణలో సాధ్యం కావడం లేదని గతంలో జరిగిన పుల్వామా దాడి నుండి నేటి వరకు దేశంలో అనేక చోట్ల ఇలాంటి మారణ హొమాలు జరగటమే నిదర్శనమని అన్నారు. దేశ భద్రత కోసం ఉగ్రవాదం అంతం అందించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్న బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు, సీనియర్ నాయకులు రామారావు, మాజీ కౌన్సిలర్లు బండి రమేష్, మండల శ్రీనివాస్, శివరాత్రి స్వామి వాసం సాంబయ్య దేవూజు సదానందం, పెండెం వెంకటేశ్వర్లు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పుల్లూరి స్వామి, వార్డు అధ్యక్షులు బీరం నాగిరెడ్డి, సంపంగి సారయ్య, పెరమండ్ల రవి, రావుల సతీష్, రాయరాకుల సారంగం, రచ్చ రఘు, కుంకీసా కుమార్ రుద్రారపు పైడయ్య, గుండెబోయిన కోటి, పోతరాజు బాబు గౌడ సంఘం అధ్యక్షుడు గిరిగాని సాంబయ్య నాయకులు పైసా ప్రవీణ్, తోట సదానందం గోనెల కర్ణాకర్, మద్దెల సాంబయ్య భోలే పాషా రాపోలు రాములు రాపోలు శీను, రాపోలు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్



**భూపాలపల్లి/ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పలిమెల మండలంలో భూపాలపల్లి పోలీస్ ప్రజా భరోసా, అంతరాష్ట్ర సరిహద్దు జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్ ను ఈనెల 28, నుంచి 30 నిర్వహించనున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో భూపాలపల్లి, ములుగు, బీజాపూర్ (సీజీ ), గడ్చిరోలి ఎమ్ హెచ్ ), జిల్లాలకు చెందిన ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొనవచ్చని, విజేతలకు మొదటి బహుమతి 25000 / రెండవ బహుమతి 15000 /మూడవ బహుమతి 10000 / ట్రోఫీలు బహుకరించనున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్లో ఎలాంటి ఎంట్రీ ఫీజు అవసరం లేదనీ క్రీడాకారులకి భోజన వసతితో పాటు దూరప్రాంతాల నుండి వచ్చేవారికి వసతి సౌకర్యం ఉంటుందని, ఆసక్తిగల గల క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, మరిన్ని వివరాల కోసం917396147071, 917306907549 ఫోన్ నంబర్లను సంప్రదించాలని వెల్లడించారు.

## జర్నలిస్టుల భద్రత చట్టం అమలుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలి.

### -జాతీయ సమావేశంలో టీ.ఎస్.జే.యూ నేతలు.




**భూపాలపల్లి/ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**
దేశ వ్యాప్తంగా జర్నలిస్టులకు భద్ర చట్టం అమలు చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని నేషనల్ జర్నలిస్ట్ యూనియన్ (ఇండియా) (ఎన్ యు జె ఐ)కార్యవర్గ సమావేశంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ప్రతినిధులు సూచించారు.రాజస్థాన్ రాష్ట్రంలోని బికనేర్ పట్టణంలో ఈనెల 26,27 తేదీలలో ఎన్ యు జె (ఐ)జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయి.ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ అధ్యక్షత వహించారు.ప్రధాన కార్యదర్శి త్రియగ్ నారాయణ,జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ పాల్గొనగా టిఎస్ జేయు తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్,జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ లు మాట్లాడుతూ తెలంగాణలో జర్నలిస్టులో గత దశాబ్ద కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టిఎస్ జెయు ఆధ్వర్యంలో పలు పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విధి నిర్వహణలో భాగంగా అనేకమంది జర్నలిస్టులు దాడులకు గురవుతున్నారని వివరించారు.దీంతో జర్నలిస్టులకు భద్రత కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని దృష్టిలో ఉంచుకొని జర్నలిస్టుల భద్రతా చట్టాన్ని పక్కాగా రూపొందించి అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాల కోసం ప్రత్యేక పథకాలను రూపొందించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షులు నారగాని పురుషోత్తం ,ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో టిఎస్ జేయూ సభ్యులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ ను యూనియన్ నిధుల ద్వారా అందజేస్తున్నట్లు తెలుపడంతో సభ్యులు అభినందించారు.కేంద్ర ప్రభుత్వం రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి నిభందనలు లేకుండా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు.జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక పథకానికి రూపకల్పన చేయాలని కోరారు.ఇందుకోసం ఎన్.యూ. జె(ఐ) ఆధ్వర్యంలో పోరాటానికి రూపకల్పన చేయాలని సూచించారు.అనంతరం జాతీయ అధ్యక్ష, కార్యదర్శులకు మెమోరాండం అందజేశారు.ఈ సమావేశంలో దేశంలోని 29 రాష్ట్రాల ఎన్ యు జె (ఐ) ప్రతినిధులు,ఆయా రాష్ట్రాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వైద్యుని నిర్లక్ష్యానికి వ్యక్తి మృతి



**రాయపర్తి/ఏప్రిల్ 26(జర్నలిస్ట్ వార్త):**ఆర్ఎంపీ వైద్యుడు నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలైంది. ఈ ఘటన రాయపర్తి మండలంలో చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...వర్ధన్నపేట మండల కేంద్రానికి చెందిన ఓర్సు మల్లేష్(40) మండలంలోని కొండూరు గ్రామానికి మట్టి తొవ్వే పని కి పని రాగా ఓల్లు నొప్పులతో బాధపడుతూ గ్రామంలోని పరమేశ్వర క్లినిక్ ఆర్ఎంపీ వైద్యుని వద్దకు శనివారం చికిత్స నిమిత్తం వెళ్ళాడు. మల్లేష్ ను పరీక్షించిన ఆర్ఎంపీ వైద్యుడు సంతోష్ నరానికి ఇంజక్షన్ ఇచ్చాడు.ఆ వైద్యం వికటించి అక్కడికక్కడే మరణించాడు.మల్లేష్ చనిపోవడంతో ఆర్ఎంపీ వైద్యుడు పరారయ్యాడు. మృతుడి మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఎలాంటి అర్హత లేకుండా వైద్య చికిత్స నిర్వహించిన ఆర్ఎంపీ వైద్యుని పై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబసభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## బిఆర్ఎస్ సభను బహిష్కరించాలి

### కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ **ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ సభను వరంగల్ ప్రజలు బహిష్కరించాలని అన్నారు శనివారం వరంగల్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో బీఆర్ఎస్‌పై రాజేందర్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌ను విధ్వంసం చేశారని ఆరోపించారు. వరంగల్ జిల్లాను ఆరు ముక్కలు చేశారని మండిపడ్డారు. వరంగల్‌కు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. సభను పాత కరీంనగర్ జిల్లా.. ఇప్పటి హనుమకొండ జిల్లాలో పెట్టుకుని ఛలో వరంగల్ అంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ సభకు వరంగల్‌కు ఏం సంబంధమని నాయిని రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు.

# భూ భారతి చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు.

## - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు/ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి' (ఆర్.ఓ.ఆర్) చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం కన్నాయిగూడెం మండలకేంద్రంలోని రైతు వేదికలో భూభారతి నూతన చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని భూభారతి చట్టంపై, అందులో పొందుపర్చిన అంశాల గురించి కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా కల్పిస్తుందని సూచించారు. భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ఈ నెలాఖరు వరకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి వచ్చే ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. తమకు న్యాయం జరగలేదని భావిస్తే రైతులు ఆర్డీఓకు, అనంతరం కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని,
ల్యాండ్ ట్రిబ్యునల్ లో కూడా అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. ఆన్లైన్లో భూ భారతి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు భూభారతి చట్టం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. సాదాబైనామా దరఖాస్తుల క్రమబద్ధీకరణకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సదస్సులో తహసిల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఓ అనిత, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండలంలోని పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుంది

## -జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ







**భూపాలపల్లి/ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందనిజిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శనివారం మల్హర్ మండలం కొయ్యూరు రైతువేదికలో జరిగిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చట్టం యొక్క ప్రాధాన్యతలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల హక్కులు కల్పనకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్లో అనేక సమస్యలకు పరిష్కారం కాకుండా పెండింగ్ ఉన్నాయని, కానీ అలాంటి అన్ని సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించబడతాయని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీసేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ లో ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్ పై ప్రత్యేక దృష్టిసారించారన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 31న భూ భారతి చట్టంలోని నిబంధనల ప్రకారం భూ రికార్డులను అప్డేట్ చేస్తామన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధా రంగానే బ్యాంకర్లు రుణాలు అందచేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదాబైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచు
కోవాలని, చట్టంపై అందరికీ సమగ్రమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిపై ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసర మైతే ఉచిత న్యాయ సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.ఈ చట్టంతో భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని తద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఉంటాయని అన్నారు. ధరణి నుంచి కొత్త పోర్టల్ భూ భారతికి మారుతున్నందున ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలెట్ స్టడీ క్రింద రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసి రైతు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే నెలలో మన జిల్లా నుండి ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ రవికుమార్, సింగిల్ విండో చైర్మన్ మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ

**-రజతోత్సవ సభతో అధికార పార్టీ నేతల వెన్నులో వణుకు. -ఉసిల్ల గుంపోలే లక్షలాదిగా తరలి రావాలి.**

**-బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపాలి. బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.**





**రాయపర్తి/ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** ప్రపంచం గర్వించేలా ఈ నెల 27 న ఎల్కతుర్తి లో నిర్వహించే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు బిఆర్ఎస్ శ్రేణులు ఉసిల్ల గుంపు ఓలే దండుల తరలి రావాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రజతోత్సవ సభకు తరలి రావాలని కోరుతూ శనివారం మండలంలోని మైలారం గ్రామం నుండి బైక్, కారు ర్యాలి ప్రారంభించి మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రజతోత్సవ సభ తో అధికార పార్టీ నేతల వెన్నులో వణుకు పుడుతోందని అన్నారు.రాష్ట్రంలో నియంత పాలనా కొనసాగుతుందని అన్నారు. అనాతికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విరక్తి చెందారని అన్నారు.ప్రస్తుతం ప్రజలు అందరూ అందరూ కేసీఆర్ వైపు చూస్తున్నారని అన్నారు. కని విని ఎరుగని రీతిలో రజతోత్సవ సభకు మండలం నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు,రైతులు,మహిళలు స్వచ్ఛందంగా తరలి వచ్చి జయప్రదం చేయాలని అన్నారు. ఈ సభతో రాష్ట్రంలో పెను మార్పులు సంభవించబోతున్నాయని అన్నారు.త్వరలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజీ ఎంపీపీ జీనుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,పూస మధు, తాళ్ళపల్లి సంతోష్ గౌడ్,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి,కక్రె రవీందర్ రెడ్డి,గారే నర్సయ్య,ఐత రాంచందర్,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి,అమ్మి రెడ్డి,వంగాల నర్సయ్య,చందు రాము యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో కాశ్మీర్ ఉగ్రదాడి కి నిరసన ర్యాలీ



**సత్తుపల్లి/ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి కి నిరసనగా సత్తుపల్లి మండలం భీమవరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఉగ్రదాడి లో అసువులు బాసిన భారతీయులకు శనివారం ఘన నివాళులు అర్పించారు. మతాలకు అతీతంగా గ్రామం లోని అన్ని మతాల వారు ఈ నిరసన ర్యాలీ లో పాల్గొనడం జరిగింది. భారతదేశం లో విహారయాత్రకి వెళ్లిన వారిని చంపడం ఉగ్రవాదుల పిరికిపంద చర్య అని దీనిని ప్రపంచం మొత్తం ఖండిస్తుంది అని ఇప్పటకీ చిప్ప చేతపట్టుకొని తిరుగుతున్న పాకిస్తాన్ ఈ దుచర్యకు పాల్పడడం సిగ్గుమాలిన చర్య అని ర్యాలీ లో పాల్గొన్న గ్రామస్తులు అన్నారు. ర్యాలీ లో ఉగ్రవాదం నశించాలి, ఉగ్రదాడి లో అసువులు బాసిన కుటుంబాలు కి మనో ధైర్యం కల్పించాలని కోరుతూ మతాల కు అతీతం గా గ్రామం లోని ప్రజలందరూ పాల్గొన్నారు.

# ప్రేమలత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**రాయపర్తి/తొర్రూరు,ఏప్రిల్ 26(జర్నలిస్ట్ వార్త):** తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన అనుమాండ్ల ప్రేమలత ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడదెబ్బతో మరణించగా శనివారం ప్రేమలత చిత్ర పటానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నివాళ్ళు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు కాకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చిన్న చూపు చూస్తుందని అన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రేమలత మృతి చెందడం జరిగిందని అన్నారు. ప్రేమలత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.అనంతరం ఇటీవల మరణించిన గ్రామానికి చెందిన చెవుల నర్సయ్య యాదవ్,ధర్మారపు సాయమ్మ ధర్మారపు సాలమ్మ, ధర్మారపు సాయిలు,ధర్మారపు మైసయ్య ఆయా కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం నింపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, తొర్రూర్ మండల మాజీ జెడ్పిటిసి,జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ , తొర్రూర్ పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, తొర్రూర్ పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమాన్ల ప్రదీప్ రెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, బిఆర్ఎస్ తొర్రూర్ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రం రాజు, చర్లపాలెం మాజీ ఎంపిటిసి ధర్మారపు కిరణ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, జినుగ అనంతరెడ్డి, పెరటి మురళీకృష్ణారెడ్డి, ఏకు మల్లారెడ్డి , అన్నారపు రాములు, మిరియాల కరుణాకర్ రెడ్డి, నక్క మహేందర్, సింగారం సతీష్, గజ్జి యాకయ్య, చెవుల వెంకన్న యాదవ్, ధర్మారపు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభ కి అధిక సంఖ్యలో బి ఆర్ ఎస్ శ్రేణులు తరలి రావాలి

## -మాజీ ఎమ్మెల్యే సండ్ర





**సత్తుపల్లి/వేంసూర్/ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** ఏల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ కి అధిక సంఖ్యలో బి ఆర్ ఎస్ శ్రేణులు తరలి రావాలి మాజీ ఎమ్మెల్యే సండ్ర పిలుపునిచ్చారు. శనివారం వేంసూర్ మండలం దుద్దుపూడి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ దిమ్మె జెండాను సండ్ర వెంకటవీరయ్య.ఆవిష్కరించారు. ఈ నెల 27వ తేదీన వరంగల్ జిల్లాలో ఎల్కతుర్తి లో నిర్వహించే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగసభ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం వేంసూర్ మండలం దుద్దుపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ దిమ్మెను, జెండాను మండల మాజీ ప్రజా ప్రతినిధులు,మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలతో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27 వ తేదీన వరంగల్ జిల్లాలో ఎల్కతుర్తి క్రాస్ రోడ్డు లో నిర్వహించే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభకు మండల నుండి నాయకులు, కార్యకర్తలు యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దొడ్ల నరసింహారావుకి నివాళులర్పించిన మండల పార్టీ అధ్యక్షుడు కాప సుధాకర్





**తల్లాడ/ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలోని వెంకన్నపేట,గూడూరు గ్రామస్తులు దొడ్డ నరసింహారావు శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాగా మండల పార్టీ అధ్యక్షుడు కాప సుధాకర్ వారి భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కటికి కిరణ్ కుమార్, బాబు రెడ్డి , కాపా మహేష్,వారాల అజయ్, భూక్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాని సద్వినియోగం చేసుకోవాలి

### -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**గణపురం/ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** శనివారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలంలోని బస్వరాజుపల్లి, పరశురాంపల్లి, ధర్మారావుపేట, నగరంపల్లి, మైలారం, లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలల్లో పీఏసీఎస్, ఐకేపీ, ఓడిసిఎంఎస్, మ్యాక్స్ సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పీఏసీఎస్ చైర్మన్, ప్రజాప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మ శాంతి కొరకు కొవ్వొత్తుల ర్యాలీ




**గణపురం/ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలో బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ బహుజన సంఘాల ఆధ్వర్యంలో శనివారంకొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి వారి ఆత్మలకు శాంతి చేకూరాలని పాకిస్తాన్ ఖబర్దార్ అని నినాదాలతో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శివ శంకర్ గౌడ్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఎస్సీ ఎస్టీ స్టేట్ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బోనాల రాజమౌళి అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ కసిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇమ్మడి వెంకటేశ్వర్లు దూడపాక దుర్గయ్య దూడపాక అఖిల్ చిలువేరు ఉదయాకర్ పోశాల మహేష్ నామాల శంకర్ మూల రఘు తిక్క రాధాకృష్ణ రత్నం కృష్ణ శనిగరపు ఆనందం శ్రీకాంత్ ఎస్ కే యూసఫ్ శ్రీనివాస్ రామకృష్ణ కొమురయ్య సామెల్ సంపత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత యువకులు మెగా జాబ్ మేళాను వినియోగించుకోవాలి

### - కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్



**గణపురం/ ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** యువత మెగా జాబ్ మేళాను వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్ అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గార్డెన్లో టాస్క్ మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవేశపెడుతున్న జాబ్ మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు ఆన్లైన్ లో అప్లికేషన్ పెట్టుకున్న వారు, పెట్టుకోని వారు తమ సర్టిఫికెట్లు వెళ్లి వీలైనంత త్వరగా అప్లై చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోకి ఘనపూర్ పోలీసు వారి సహాయంతో వెహికిల్స్ సదుపాయం ఏర్పాటు చేశారని తెలిపారు. అందువల్ల ఘనపూర్ మండలం లోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాబు మేళ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకుంటూ యువకుల ఉపాధి కొరకై ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో అందరికీ ఉద్యోగ అవకాశాలు దొరకాలని ఆకాంక్షించారు. విధిగా గ్రామంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా గణపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్ తెలిపారు.




## బీఆర్ఎస్ సభకు పాదయాత్ర

**పర్వతగిరి/ఏప్రిల్ 26(జర్నలిస్ట్ వార్త):** బీఆర్ఎస్ రజతోత్సవ సభలు వర్ధిల్లాలని వెంకటగిరి శివారు చంద్ర తాండ నుండి 75 ఏళ్ల భూక్యా గ్యాంగ్య అనే వ్యక్తి పాదయాత్ర చేస్తున్నారు. చింత నెక్కొండ, గవి చర్ల మీదుగా ఈ పాదయాత్ర సాగుతుంది. దీంతో శనివారం హాట్యతండా టిఆర్ఎస్ నాయకులు బాదావత్ సంతోష్, కార్యకర్తలు అతనిని సన్మానించి కావలసిన సౌకర్యాలు కల్పించారు.

# నేడే భూపాలపల్లిలో మెగా జాబ్ మేళా..

### అన్ని ఏర్పాట్లు పూర్తి - ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి /ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** నేడు ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి రాత్రి వరకు భూపాలపల్లిలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో పాటు పలువురు ఎమ్మెల్యేలు రానున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి రేపటి మెగా జాబ్ మేళా కార్యక్రమానికి వచ్చే అభ్యర్థులకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ మహోన్నత కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నిరుద్యోగులు గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకునేలా పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా, ఈ జాబ్ మేళా కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, ప్రతీ ఆరు నెలలకొకసారి జాబ్ మేళాను భూపాలపల్లిలో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమానికి వచ్చే అభ్యర్థులు మొత్తం ఐదు సెట్లతో కూడిన విద్యార్హత సర్టిఫికెట్లతో రావాలని, ఎంపికైన అభ్యర్థులకు వివిధ కంపెనీలో నెలకు రూ.15 వేల నుండి రూ.50 వేల వరకు వేతనం పొందవచ్చని టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వెంట పలువురు పట్టణ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### -వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు



**నర్సంపేట/ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి శ్రీ తక్కల్లపల్లి రవీందర్ రావు అన్నారు. శనివారం ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలో ఎం ఏ సి ఎస్ కి చెందిన కాకతీయ రైతు సంఘం, అయోధ్యనగర్ గ్రామంలో రైతు సంఘల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం కొనుగోలు కేంద్రాలను రవీందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ. రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాల్సిన అవసరం ఉందని,అందుకే తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు క్వింటాకు 2320 రూపాయల గిట్టుబాటు ధరను చెల్లిస్తోందని,దానితో పాటు ఒక క్వింటాకు 500 రూపాయల బోనస్ ను ఇస్తోందని అన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని స్థానిక సంఘాల ద్వారా ఏర్పాటు చేయబడిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని, అలాగే ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను పొందాలని కోరారు. తెలంగాణలో రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని,అందుకే రాష్ట్రం లోని రైతులందరికీ 2లక్షల లోపు ఉన్న ఋణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులందరూ అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం, తాలు, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఇట్టి కార్యక్రమంలో అశోకనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ ఏ ఎం సి డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపని గుండ్ల యాకన్న సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ రావు బీసీ సెల్ అధ్యక్షులు కాదురు సారయ్య.సమ్మయ్య బొంపల్లి అనిల్ రావు. రాజు సీనియర్ నాయకులు ఇరుకు ప్రభాకర్ రావు ఇరుకు సాగర్ రావు ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునీందర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొడ్ల మురళి గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండి సంజీవ బుర్ర మురళి బానోత్ మల్లేష్ బానోతు విజయ్ అలవాల రమేష్ వివిధ పార్టీల నేతలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్టేషన్ ఘనపూర్ లో జరుగు మందకృష్ణ మాదిగ సన్మాన సభ విజయవంతం చేయాలి.

### ఎమ్మార్పీఎస్ మనవి ఇన్చార్జ్ జేరిపోతుల సుధాకర్ మాదిగ



**ధర్మసాగర్/ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** మందకృష్ణ మాదిగ సన్మాన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి జేరిపోతుల సుధాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు అన్వేష్ అధ్యక్షతన శనివారం జరిగింది ఈ కార్యక్రమంలో వచ్చేసి వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాల అలుపెరగని సామాజిక ఉద్యమ నిర్మాతగా వర్గీకరణ విజయ ఫలాలు జాతికి అందించి చిరస్మరణీయుడిగా నిలిచిన పీడిత వర్గాల ఆత్మగౌరవ, హక్కుల ఉద్యమ ప్రతీక మందకృష్ణ మాదిగ గారికి దేశ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డు రావడం, అలాగే మూడు దశాబ్దాల ఉద్యమ చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణ నెరవేరడంతో ఆ మహనీయున్ని మే నెల 2వ వారంలో స్టేషన్ గణపూర్ లో జరుగు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా సత్కరించుకొని జాతి చైతన్య స్ఫూర్తిని ఆ సభతో పొందాలని అన్నారు. ధర్మసాగర్ మండల పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని, ప్రతి హృదయాన్ని తట్టి లేపేలా అన్ని రాజకీయ పక్షాలను మాదిగ జాతి నాయకులను, ఉద్యమ సంఘాలను ఏకం చేసి ఐక్యంగా ఆ సన్మాన సభ విజయవంతం కోసం కృషి చేయాలని కోరారు. జాతి అధినేతకు అన్ని పక్షాలు ఏకమై ఘన సన్మానం చేసేలా మన అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకునేలా శ్రమించాలని జాతి చైతన్యం మీదనే మన వర్గాల భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని అందుకు అందరిని కలుపుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, వికలాంగుల హక్కుల మండల అధ్యక్షులు మాచర్ల బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బొడ్డు ప్రణయ్ మాదిగ, నక్క రమేష్ మాదిగ, చిలుక అభిలాష్ మాదిగ, గంగారపు సత్యం మాదిగ, గంగారపు కిష్టఫర్ మాదిగ, మాచర్ల సంపత్ మాదిగ, చింత అరవింద్ మాదిగ, కొట్టే వినయ్ మాదిగ, మాచర్ల మనోజ్ మాదిగ, మాచర్ల మున్నా మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే ..

### మూడేళ్లలోనే కట్టారు...మూఢేళ్లలోనే కూలిపోయింది

### కెసిఆర్ ఎనిమిదో వింత మాటలు నిజమయ్యాయి: కోమటిరెడ్డి



**హైదరాబాద్,:ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**ప్రపంచంలో ఎనిమిదో వింత ఏదయినా ఉందంటే అది కాళేశ్వరమేననిమంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మూడేళ్లలో ప్రాజెక్టను కట్టి దానిని మూడేళ్లలోనే కూలేట్టు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్దని అన్నారు. అందుకే ఇది ఎనిమిదో వింత అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారంగాంధీభవన్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమిషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్ఎల్బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ ఇచ్చిన రిపోర్ట్పై కేటీ-ఆర్కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి వ్యాఖ్యానించారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారన్నారు. 'తెలివున్న వారెవరైనా కాళేశ్వరం చేపడతారా? మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారు. మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. వాటిలో నీళ్లు నింపితే ఈపాటికే మొత్తం కొట్టుకుపోయేది. ప్రాజెక్టు నిర్మాణానికి తుమ్మిడిహట్టి సరైన ప్రాంతమని ఇంజినీర్లు చెప్పారు. తుమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్కు పేరు వస్తుందని పక్కన పెట్టారని కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పేర్కొన్నారు.

# వైసిపి హయాంలో అన్ని రంగాల్లో దోపిడీ

## లిక్కర్, దోపిడీలో అతిపెద్ద కుంభకోణం: నిమ్మల




పాలకొల్లు,**ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** జగన్ పాలనలో అన్ని రంగాలూ దోపిడీకి గురయ్యాయని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. గతంలో డిస్టిబ్ర్యూటరీల నుంచి మద్యం షాపుల వరకు జగనే పెట్టుకున్నారని విమర్శించారు. లిక్కర్, శాండ్ మైన్స్, భూముల దోపిడీపైనే జగన్ దృష్టి పెట్టారన్నారు. పాలకొల్లు మండలంలో మన రైతు– మన రామానాయుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రూ. కోటి విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వైసీపీ హయాంలో జరిగినంత లిక్కర్ లూటీ– మరెక్కడా జరగలేదు. తెలంగాణలో డిస్టిలరీ స్కామ్‌తో పోలిస్తే జగన్ లిక్కర్ స్కామ్ ఎవరెస్టును తాకుతుందని నిమ్మల విమర్శించారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై అనుమానాలు

## హత్య అని తాము నమ్మతున్నాం

## రీపోస్ట్ మార్టమ్ కోసం పిల్ దాఖలు: హర్షకుమార్



రాజమండ్రి,**ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ఇంకా అనుమానాలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి.. అది రోడ్డు ప్రమాదంగా తేల్చిన పోలీసులు.. దానికి సంబంధించిన కొన్ని ఆధారాలను కూడా బయటపెట్టారు.. అయితే, పాస్టర్ ప్రవీణ్ పగడాలది హత్య అనడానికి అనుమానాలు ఉన్నాయని అమలాపురం మాజీ ఎంపీ హర్ష కుమార్ అన్నారు .. అసలు మృతదేహాన్ని ఘటనా స్థలం వద్దకు వెనుక నుంచి తీసుకువచ్చినట్లుగా నాకు అనుమానం ఉందన్నారు. రీపోస్ట్ మార్టం కోసం హైకోర్టులో పిల్ వేశానని హర్ష కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో నేను వేసిన పిల్ కు సహకరించాలని రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హర్ష కుమార్ కోరారు. మరోవైపు, సీబీఐ విచారణ చేసినా పాస్టర్ ప్రవీణ్ కేసులో న్యాయం జరగదని అభిప్రాయపడ్డారు హర్షకుమార్.. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు, విశాఖ పోర్టులో డ్రగ్స్ కేసులను సీబీఐ ఏమీ తేల్చలేదని గుర్తు చేశారు. అందుకే సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్ చేస్తున్నానని అన్నారు. వచ్చే నెల 24న పాస్టర్ ప్రవీణ్ ఘటనా స్థలం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు– హర్ష కుమార్ ప్రకటించారు. ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు విధించ వద్దని విజ్ఞప్తి చేశారు. బహిరంగ సభకు కేఏ పాల్ ను ఆహ్వానిస్తానని అన్నారు.. పాస్టర్ ప్రవీణ్ ది హత్య అని నమ్మేవాళు వచ్చేనెల 24న బహిరంగ సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇక, సీఎంగా ఉన్న చంద్రబాబును ఏకవచనంతో సంభోదించడం తప్పే, ఫ్రస్టేషన్ లో ఉండి సీఎం చంద్రబాబును ఏకవచనంతో సంభోదించినందుకు క్షమాపణ చెబుతున్నానని అన్నారు మాజీ ఎంపీ హర్షకుమార్. కాగా, 'నన్ను అరెస్టు చేసి పోలీసులు 5 గంటల పాటు– కారులో తిప్పడం వల్లే అసహనానికి లోనై కోపంలో సీఎంను ఏకవచనంతో మాట్లాడా.. ఆ తర్వాత అలా మాట్లాడినందుకు బాధపడ్డాను అన్నారు.. వ్యక్తిగత విమర్శలు నా స్వభావం కాదు. అవసరమైతే క్షమాపణ చెబుతా. ఏ పార్టీనైనా పొగడటం నాకు చేతకాదు. అంశాల ప్రాతిపదికన విమర్శిస్తాను అంటూ రెండు రోజుల క్రితం ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన.. ఈ రోజు మీడియా సాక్షిగా సీఎం చంద్రబాబుకు క్షమాపణలు చెప్పారు.

-----------

# కాశ్మీర్‌లో శాంతి జీర్ణించుకోలేని పాక్

## దాడుల వెనక ఉగ్ర కుట్రకు పాక్ హస్తం

## ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



విశాఖపట్టణం,**ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దేశాలు మూల్యం చెల్లించక తప్పదు అని హెచ్చరించారు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.. విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పహల్గామ్ ఉగ్రదాడిపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేవారు.. పహల్గామ్‌లో జరిగిన దాడి దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యగా పేర్కొన్నారు సత్యకుమార్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఏ నిర్ణయం అయినా.. మా మద్దతు ఉంటుందని అగ్రదేశాలు ముందుకు రావడం శుభపరిణామం అన్నారు.. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో అక్కడ ప్రజల దృష్టి మరల్చడం కోసం ఈ దాడికి తెగబడ్డారని ఆరోపించారు.. ఆర్టికల్ 370 రద్దుతో కాశ్మీర్ లో ప్రశాంత పరిస్థితిని జీర్ణించుకోలేక దుష్ట శక్తులు దాడులుకు తెగబడుతున్నాయని ఫైర్ అయ్యారు.. ఇక, సోషల్ మీడియాలో మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టింగులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సత్యకుమార్

యాదవ్.. అంతేకాదు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దేశాలు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.. ఈ సమయంలో భారత్ ప్రజల ఐక్యతగా నిలబడాల్సిన సమయం ఇదే అంటూ పిలుపునిచ్చారు.. దేశ సమగ్రతకి కేంద్ర ప్రభుత్వం నిర్ధిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్..

# కాశ్మీర ఘటనతో ఆగిన పెళ్లి బాజా

## రాజస్థాన్ యువకుడితో..పాక్ అమ్మాయి పెళ్లి

జయపుర,**ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):** భారత్– పాక్ సంబంధాలు బాగా దెబ్బ తిన్న ఈ నేపథ్యంలో.. ఓ యువకుడి పెళ్లి అర్థాంతంగా ఆగిపోయింది. బరాత్‌తో పాక్‌లోకి ఎంట్రీ ఇద్దామనుకున్న వరుడికి సైన్యం షాక్ ఇచ్చింది. పెళ్లీ లేదు.. గిల్లీ లేదు పొమ్మంటూ వెనక్కు పంపేసింది. ఈ సంఘటన రాజస్తాన్‌లోని బార్మర్‌కు చెందిన సైన్‌తాన్ సింగ్ జీవితంలో చోటు–చేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. రాజస్తాన్‌లోని బార్మర్‌కు చెందిన 25 ఏళ్ల సైన్‌తాన్ సింగ్‌కు పాకిస్తాన్, సింధు ప్రావిన్స్‌లోని అమర్ కోట్ జిల్లాకు చెందిన కేశర్ కన్వర్ అనే యువతితో నాలుగేళ్ల క్రితం పెళ్లి నిశ్చయం అయింది. నిశ్చితార్థం కూడా పూర్తయింది. పాకిస్తాన్ వెళ్లడానికి వీసాలు అ÷–లపై చేసి, క్లియరెన్స్ రావడానికి మూడు సంవత్సరాలు పట్టింది. ఫిబ్రవరి 18వ తేదీన వీసా క్లియరెన్స్ వచ్చింది. దీంతో ఏప్రిల్ 30వ తేదీన పెళ్లి ఫిక్స్ అయింది. గురువారం పెళ్లి బంధుజనం బరాత్‌తో వాఘా బార్డర్ దగ్గరకు చేరుకున్నారు. అయితే, సైనికాధికారులు వారిని పాకిస్తాన్‌లోకి వెళ్లనివ్వలేదు. ఎంత బతిమలాడినా ఒప్పుకోలేదు. వెనక్కు తిప్పి పంపేశారు. దీంతో వరుడు షాక్ తిన్నాడు. నాలుగేళ్ల ఎదురు చూపులకు బ్రేక్ పడటంతో కన్నీళ్లు పెట్టు–కున్నాడు. సైన్‌తాన్ సింగ్ మాట్లాడుతూ.. ' మేము ఈ పెళ్లి కోసం నాలుగేళ్లు ఎదురు చూశాం. అన్ని లీగల్ పద్ధతుల్ని ఫాలో అయ్యాము. అయినా ఇప్పుడిలా జరిగింది. అంతా ఒక్క సారిగా కుప్పకూలిపోయింది. తర్వాత ఏం జరుగుతుందో అర్థం కావటం లేదు. ఏం చేయాలో కూడా అర్థం కావటం లేదు' అంటూ బాధపడ్డాడు.

# ఆత్మరక్షణలో పాక్ నేతలు

## సింధూజలాల ఒప్పందం రద్దుతో గిలగిల -తట్టుకోలేక పలు రకాలుగ ప్రేలాపనలు

ఇస్లమాబాద్,**ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**
పహల్గాం దాడి వెనుకున్న కీలక సూత్రధాని పాక్‌కు ఝలకిచ్చేందుకు భారత్ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడం ద్వారా దయాది దేశానికి భాతర్ గట్టి షాకే ఇచ్చింది. రాబోయే ముప్పును తలుచుకుని పాక్ రాజకీయ నేతలు మొదలు సామాన్యుల వరకూ ఇప్పుడు వణికి పోతున్నారు. అయినా మేకపోతు గాంభీర్యంతో బీరాలు పలుకుతున్నారు. చిక్కులు తప్పవని చింతిస్తున్నారు. ప్రధాని మోదీ బీహార్‌లో చేసిన ప్రసంగం తరువాత పాక్ నేతలు తమ నోటికి పనిచెప్పడం మొదలెట్టారు. ఉగ్రవాదులను ప్రపంచం అంచులవరకూ వెంటాడి అంతమొందిస్తామని ప్రధాని మోదీ బీహార్‌లో ప్రసంగించిన విషయం తెలిసిందే. ఉగ్రవాదులను, వారికి మద్దతు ఇచ్చే వారిని వదిలిపెట్టేది లేదని గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత్ చర్యలు పాక్‌కు భారీ షాకిచ్చాయనేందుకు సూచనగా అక్కడి పీపీపీ పార్టీ నేత బిలావాట్ భుట్టో జర్దారీ



సంచలన వ్యాఖ్యలు చేశాడు. సింధూ నదీలో నీరు ప్రవహించకపోతే పాక్ ప్రత్యర్థుల రక్తం పారుతుందంటూ బిలావాల్ నోరు పారేసుకున్నారు. సింధూ నాగరికత పరిరక్షకులం తామే అంటూ భారత్‌కు హెచ్చరికలు జారీ చేశారు. సింధూ నది మాదే. ఎప్పటికీ మాదే. నదిలో నీరైనా పారుతుంది లేదా వారి రక్తమైనా పారుతుంది. పాకిస్థాన్ గానీ అంతర్జాతీయ సమాజం కానీ ఈ యుద్ధ కాంక్షను అస్సలు సహించదు. వేల ఏళ్ల నాటి సింధూ నాగరికతకు తాము వారసులమని మోదీ అంటుంటారు. కానీ ఈ సంస్కృతికి పరిరక్షకులము మేమే. ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుకుంటామని అంటూ ఓ ర్యాలీలో ప్రగల్భాలు పలికారు. భారత్‌తో ఉద్రిక్తతలు మరింత ముదిరేలా బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారు. అంతకు మునుపు, పాక్ రక్షణ శాఖ మంత్రి కూడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. భారత్, పాక్‌ల మధ్య సింధూ, దాని ఉపనదుల జలాల పంపిణీ కోసం 1960లో ఈ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం తూర్పున ఉన్న బియాస్, రావీ, సట్లజ్ నదుల్లోని నీళ్లపై హక్కులు భారత్‌కు, సింధూ నది, ఛెనాబ్, ఝెలమ్ నదుల నీళ్లు పాక్‌కు దక్కాయి. అయితే, పహల్గాం దాడి తరువాత పాక్ తగిన గుణపాఠం చెప్పాలన్న సంకల్పంతో ఉన్న భారత్ ఈ ఒప్పందం అమలును నిలుపుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ క్రమంలో సింధూ నది నీటిని భారత్ దిగువన ఉన్న పాక్‌కు విడుదల చేయకపోతే దాయాది దేశానికి షాక్ తప్పదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# లక్షలాది మంది సమక్షంలో పోప్ అంత్యక్రియలు...







**ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**
వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు అత్యంత భక్తిశ్రద్ధలతో, లక్షలాది మంది ప్రజల సమక్షంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఐక్యరాజ్యసమితి చీఫ్, యూరోపియన్ యూనియన్ నేతలు, బ్రిటన్ యువరాజు విలియం, స్పెయిన్ రాజకుటుంబ సభ్యులు సహా పలువురు ప్రపంచ నేతలు, ప్రముఖులు హాజరయ్యారు. దాదాపు 2 లక్షల మంది ప్రజలు తమ ప్రియతమ పోప్‌కు తుది వీడ్కోలు పలికేందుకు తరలివచ్చారు. పోప్ ఫ్రాన్సిస్‌ను 'ప్రజల పోప్' గా కార్డినల్ గియోవన్నీ బటిస్టా రే అభివర్ణించారు. సామాన్యులతో సైతం మమేకమయ్యే అద్భుతమైన శైలి ఆయన సొంతమని కొనియాడారు. తన 12 ఏళ్ల పదవీకాలంలో చర్చిలో సంస్కరణలకు, పేదల సేవకు పోప్ ఫ్రాన్సిస్ అధిక ప్రాధాన్యతనిచ్చారు. ఆయన కోరిక మేరకే అంత్యక్రియల కార్యక్రమాలను నిరాడంబరంగా నిర్వహించారు. వాటికన్ సంప్రదాయాలకు భిన్నంగా, రోమ్‌లోని సెయింట్ మేరీ మేజర్ బాసిలికాలో ఆయన భౌతికకాయాన్ని ఖననం చేయనున్నారు. భారత్ తరపున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలోని ప్రతినిధి బృందం పోప్ అంత్యక్రియలకు హాజరైంది. కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్ మాట్లాడుతూ.. పోప్ ఫ్రాన్సిస్ అన్ని మతాలు, జాతులను గౌరవించిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా పోప్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ, సమాజానికి ఆయన చేసిన సేవలను ప్రపంచం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ట్వీట్ చేశారు. గతంలో వలసలు, వాతావరణ మార్పులు వంటి అంశాలపై ట్రంప్ విధానాలతో పోప్ ఫ్రాన్సిస్ విభేదించినప్పటికీ, ఆయనపై గౌరవంతోనే అంత్యక్రియలకు హాజరైనట్లు ట్రంప్ విలేకరులకు తెలిపారు. కాగా, పోప్ అంత్యక్రియలకు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ రోమ్‌లో సమావేశమయ్యారు. ఇరువురు నేతలు కొద్దిసేపు ప్రైవేట్‌గా భేటీ అయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో వైట్‌హౌస్‌లోని ఓవల్ కార్యాలయంలో జరిగిన సమావేశం తర్వాత వీరిద్దరూ ముఖాముఖిగా భేటీ కావడం ఇదే తొలిసారి.

# కన్నడ నటి రన్యారావుకు హైకోర్టులో చుక్కెదురు

## బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన కర్ణాటక హైకోర్టు

**ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**
14.7 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్న డీఆర్ఐ బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యారావుకు కర్ణాటక హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆమెతో పాటు మరో నిందితుడు తరుణ్ కొండూరు రాజు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. జస్టిస్ ఎస్. విశ్వనాథ్ శెట్టి ఈ మేరకు తీర్పు వెలువరించారు. డీఆర్ఐ అధికారుల వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి, నిందితుల అభ్యర్థనలను తోసిపుచ్చారు.
గత నెలలో దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తరలిస్తూ రన్యారావు బెంగళూరు విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులకు పట్టుబడిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఆమె వద్ద నుంచి సుమారు 14.7 కిలోల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో రన్యాతో పాటు ఇప్పటివరకు ముగ్గురిని అరెస్టు చేశారు. అయితే, ఈ వ్యవహారంలో తన ప్రమేయం లేదని, తనను బెదిరించి ఇరికించారని రన్యారావు మొదట చెప్పినట్లు అధికారులు తెలిపారు. కానీ, డీఆర్ఐ లోతైన దర్యాప్తులో భాగంగా, ఈ బంగారం అక్రమ రవాణాలో రన్యారావు కొన్నేళ్లుగా కీలక పాత్ర పోషిస్తున్నట్లు తేలిందని అధికారులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆమెకు బెయిల్ మంజూరు చేయవద్దని గట్టిగా వాదించారు. ఈ కేసులో మూడో నిందితుడిగా (ఏ3) ఉన్న ఆభరణాల వ్యాపారి సాహిల్ జైన్‌ను కూడా డీఆర్ఐ అధికారులు అదుపులోకి



తీసుకున్నారు. కాగా, బెయిల్ కోసం రన్యారావు చేసిన ప్రయత్నాలు ఇప్పటికే రెండుసార్లు విఫలమయ్యాయి. ఆర్థిక నేరాల ప్రత్యేక న్యాయస్థానం, 64వ సెషన్స్ కోర్టులలో ఆమె బెయిల్ పిటిషన్లు తిరస్కరణకు గురయ్యాయి. తాజాగా హైకోర్టు కూడా బెయిల్ నిరాకరించింది.

# చంద్రబాబు అప్పుడూ..ఇప్పుడూ విలనే

**అనవసరంగా హీరోగా చూపిస్తున్నారు**

**ఏడాది పాలనలో ఒక్క హామీ నెరవేర్చలే**

**మాజీమంత్రి అంబటి రాంబాంబు విమర్శలు**

గుంటూరు,**ఏప్రిల్26(జర్నలిస్ట్ వార్త):**చంద్రబాబు ఏడాది కాలం పాలనలో ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదని సీఎం చంద్రబాబు నాయుడపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన.. ఏమీ చేయకపోయినా చంద్రబాబును హీరోలా చూస్తున్నారు.. అసలు చంద్రబాబు హీరో కాదు.. విలన్.. గతంలోనూ విలన్ లాగే వ్యవహరించారని హాట్ కామెంట్లు చేశారు.. సోషల్ మీడియా సైకోల తోక కత్తిరిస్తానని అధికారంలోకి రాగానే చంద్రబాబు ప్రగల్భాలు పలికారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టేవారి కోరలు పీకేస్తామన్నారు. పీడీ యాక్ట్ పెట్టి తాటతీస్తామన్నారు.. చంద్రబాబు అసభ్యకర మైన పోస్టులు పెట్టే వారిని ప్రోత్సహిస్తూనే ఉన్నారని.. కానీ, వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు.. జగన్ మోహన్ రెడ్డి ఆయన కుటు–oబ సభ్యులపై చాలా దారుణమైన పోస్టులు... వ్యాఖ్యలు చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు అంబటి.. చేబ్రోలు కిరణ్ ను పెంచిపోషించింది చంద్రబాబు కాదా..? చేబ్రోలు కిరణ్ ఎంతో మందిపై చాలా దారుణంగా మాట్లాడాడు. చేబ్రోలు కిరణ్ ను అరెస్ట్ చేసి.. వదిలేశారు.. చేబ్రోలు కిరణ్ విడుదలైనంత తొందరగా సోషల్ మీడియా కేసులో అరెస్ట్ అయిన వారెవరూ విడుదల కాలేదు.. వైసీపీ నుంచి ఎవరు అరెస్ట్ అయినా



వారిని పిటిషన్ వేసి కస్టడీకి తీసుకుంటు–న్నారు.. కానీ, చేబ్రోలు కిరణ్ ను మాత్రం పోలీస్ కస్టడీకి తీసుకోలేదు అని ఫైర్ అయ్యారు.. చంద్రబాబు పెంచి పోషించాడు కాబట్టే చేబ్రోలు కిరణ్ కేసులో 24 గంటల్లో విచారణ పూర్తయిపోయింది.. చంద్రబాబు చేయించిన ఏ అరెస్ట్ లోనూ ఇంత త్వరగా విచారణ పూర్తికాలేదు.. చంద్రబాబు డైరెక్షన్ లో కొన్ని వందల మంది ఐ–టిడిపిలో పనిచేస్తున్నారు.. ఎవరిని ఎక్కువ బూతులు తిడితే వారిని అంత పోషిస్తామని చెబుతున్నారు.. చంద్రబాబు మాటలన్నీ దొంగమాటలు అని దుయ్యబట్టారు. స్వాతి రెడ్డి అనే సోషల్ మీడియా కార్యకర్త పేరు స్వాతి చౌదరి .. జగన్ మోహన్ రెడ్డి ఫోటోలు మార్ఫింగ్ చేయించేది చంద్రబాబు, లోకేష్ అని ఆరోపించారు.. టిడిపిని మేం ప్రశ్నిస్తే వాళ్లకంటే ముందు సీమ రాజా అనేవాడు స్పందిస్తాడు. వైసీపీ కండువా వేసుకుని టీ–డీపీ తరపున మమ్మల్ని తిడతాడు. సీమరాజాపై ఒకసారి కేసుపెట్టా.. మళ్లీ పెడతా అని హెచ్చరించారు. కిరాక్ ఆర్పీ.. రోజా జగన్ మోహన్ రెడ్డిని.. నన్ను.. రోజాను తిడతాడు.. చంద్రబాబుతో ఫోటోలు దిగుతాడు. వ్యక్తిత్వ హననం చేయడం చంద్రబాబుకి వెన్నతో పెట్టి విద్య అని విమర్శించారు.. ఎన్టీఆర్ తో మొదలుపెట్టి ఇప్పటికీ ఎదుటి వారి వ్యక్తిత్వాన్ని హననం చేస్తూనే ఉన్నాడు.. వ్యక్తిత్వ హననం చేసి చంద్రబాబు పైశాచికానందం పొందుతున్నాడు. సోషల్ మీడియాలో వారిని పెంచి పోషించేది వారికి డబ్బులిచ్చేది చంద్రబాబే.. సోషల్ మీడియాలో పనిచేస్తే పేమెంట్ ఇస్తానని చెప్పింది చంద్రబాబు.. ఎవరు బాగా తిడితే వారికి ఎక్కువ పేమెంట్ ఇస్తామని సాక్షాత్తూ చంద్రబాబే చెప్పారని.. యూ ట్యూబ్ లలో సైతం ఎంతో దుర్మార్గంగా.. దారుణమైన పోస్టులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. మార్ఫింగ్ చేసిన పోస్టులు పెట్టిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరు.. చేబ్రోలు కిరణ్ వంటి వారిని పెంచి ప్రోత్సహిస్తూ.. మహిళలను ఏదైనా అంటే సహించేది లేదని బిల్డప్ ఇస్తున్నారని మండిపడ్డారు అంబటి రాంబాబు.. చంద్రబాబుని మోసేది సీమరాజా, కిర్రాక్ ఆర్పీ వంటి వారే.. ఇంత నీచమైన స్థితికి టిడిపి దిగజారిపోవడం బాధాకరం.. ఐ–టిడిపి ద్వారా జరుగుతున్న నీచమైన ప్రచారాలకు చంద్రబాబు చెక్ పెట్టాలి.. ఏ ఒక్కరినీ వదలం అందరి పైనా కేసులు పెడతాం అని హెచ్చరించారు.. ఇక, అనిత పేరుకే హోంమంత్రి.. హోంశాఖ గురించి ఆమెకు తెలియదు... హోంశాఖను నడిపించేది లోకేష్ అని ఆరోపించారు.. మా ఫిర్యాదుల పై పోలీసులు కేసులు రిజిస్టర్ చేయకపోతే న్యాయపరంగా పోరాడుతాం అన్నారు.. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న వికృతచేష్టల పై పోరాడుతామని ప్రకటించారు మాజీ మంత్రి అంబటి రాంబాబు..

జర్నలిస్ట్ వార్త


# వరుణుడిదే విజయం



**పంజాబ్ 201/4 -ప్రభ్‌సిమ్రన్, ప్రియాన్ష్ అర్ధసెంచరీలు**

**కోల్‌కతా ఇన్నింగ్స్‌కు వర్షం అంతరాయం -మ్యాచ్ రద్దు.. ఇరు జట్లకు చెరో పాయింట్**



కోల్‌కతా: తాజా ఐపీఎల్‌లో తొలిసారి ఓ మ్యాచ్ వర్షార్పణమైంది. శనివారం ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్-పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్‌కు వరుణుడు అడ్డు తగిలాడు. అయితే మొదట పంజాబ్ ఇన్నింగ్స్ సజావుగానే సాగింది. కానీ ఆ తర్వాత భారీ ఛేదన కోసం బరిలోకి దిగిన కోల్‌కతా కేవలం ఒక ఓవర్ మాత్రమే ఆడగలిగింది. ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం ఆరంభం కావడంతో ఇరు జట్ల ఆటగాళ్లు పెవిలియన్‌కు చేరారు. వెంటనే పూర్తి మైదానాన్ని కవర్లతో కప్పి ఉంచినా వర్షం మాత్రం తెరిపినివ్వలేదు. గంటన్నర వేచి చూసినా పరిస్థితుల్లో మార్పు లేకపోవడంతో రాత్రి 11 గంటలకు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు అంపైర్లు ప్రకటించారు. దీంతో ఇరుజట్లకు చెరో పాయింట్ లభించింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 201 పరుగులు చేసింది. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (49 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్లతో 83), ప్రియాన్ష్ ఆర్య (35 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 69) మెరుపు అర్ధసెంచరీలు సాధించగా.. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (25 నాటౌట్) ఫర్వాలేదనిపించాడు. వైభవ్ అరోరాకు 2 వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనలో మ్యాచ్ ఆగే సమయానికి నైట్‌రైడర్స్ ఒక ఓవర్‌లో వికెట్ కోల్పోకుండా ఏడు పరుగులు సాధించింది.

%ఓపెనర్లు అదుర్స్: టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పంజాబ్‌కు ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్, ప్రియాన్ష్ ఆర్య అదిరే ఆరంభాన్నిచ్చారు. కెప్టెన్ నిర్ణయాన్ని వమ్ము చేయకుండా ఇన్నింగ్స్‌ను కదం తొక్కించారు. చక్కటి సమన్వయంతో పాటు ఇద్దరూ పోటాపోటీ బౌండరీలతో చెలరేగారు. అయితే 15 ఓవర్లలోనే 161 స్కోరుతో ఉన్న వేళ పంజాబ్ స్కోరు సులువుగా 220కి చేరుతుందనిపించింది. కానీ డెత్ ఓవర్లలో కోల్‌కతా పేసర్లు కట్టడి చేశారు. దీంతో జట్టు కష్టంగా 200 దాటగలిగింది. అంతకుముందు ప్రియాన్ష్ తొలి బంతినే ఫోర్‌గా మలిచి తన ఉద్దేశాన్ని చాటుకున్నాడు. నాలుగో ఓవర్‌లో ఆర్య 4,4.. ఐదో ఓవర్‌లో ప్రభ్ 4,6తో పవర్‌ప్లేలో జట్టు 56 రన్స్ సాధించింది. అలాగే హర్షిత్ ఓవర్‌లో ఆర్య వరుసగా 4,6,4తో 27 బంతుల్లోనే ఫిఫ్టీని పూర్తి చేశాడు. ఇక 11వ ఓవర్‌లో ప్రభ్ రెండు సిక్సర్లు, ఆర్య ఓ సిక్సర్‌తో స్పిన్నర్ నరైన్ 22 పరుగులిచ్చుకున్నాడు. ఓవర్‌కు 10 పరుగుల రన్‌రేట్‌తో దూసుకెళు తున్న ఈ జోడీకి రస్సెల్ చెక్ పెట్టాడు. 12వ ఓవర్‌లో ప్రియాన్ష్‌ను అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆర్య నిష్క్రమించాక ప్రభ్‌సిమ్రన్ బ్యాట్ ఝుళిపించాడు. 13వ ఓవర్‌లోనే 4,4,6తో హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. స్పిన్నర్ వరుణ్ ఓవర్‌లో ప్రభ్ 4,4,6,4 బాదడంతో 19 పరుగులు వచ్చాయి. అయితే సెంచరీ ఖాయమనుకున్న వేళ పేసర్ వైభవ్ విసిరిన లో ఫుల్‌టాసకు ప్రభ్ క్యాచ్ అవుటయ్యాడు. అయితే అప్పటికి ఓవర్‌కు 11 పరుగుల రన్‌రేట్‌తో పంజాబ్ దూసుకెళుతోంది. కానీ రస్సెల్, వైభవ్ డెత్ ఓవర్లలో కట్టడి చేశారు. ఈ సమయంలో మ్యాక్స్‌వెల్ (7), జాన్సెన్ (3) వికెట్లను సైతం కోల్పోయిన పంజాబ్ ఆఖరి ఆరు ఓవర్లలో చేసింది 43 పరుగులే. ఇక, శ్రేయాస్ క్రీజులోనే ఉన్నా భారీ షాట్లు ఆడలేకపోయాడు

## కిశోర్ కు మంచి భవిష్యత్ ఉంది

### ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి



ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శన చేస్తూ అభిమానులను నిరాశపరుస్తోంది. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచుల్లో ఆరింటిలో ఓడి పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో నిలిచింది. అయితే తాజాగా చెపాక్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచులో విజయం సాధించి ప్లే ఆఫ్స్ ఆశల్ని సజీవం చేసుకుంది. అయితే మ్యాచ్ అనంతరం ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి కీలక వ్యాఖ్యలు చేశారు. తమ జట్టు.. మెగా వేలంలో ఓ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ను దక్కించుకునేందుకు తీవ్రంగా పోటీ పడిందని, కానీ కొనుగోలు చేయలేక పోయిందని చెప్పాడు.గుజరాత్ టైటాన్స్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ రవిశ్రీనివాసన్ సాయి కిశోర్ ప్రదర్శన తనను బాగా ఆకట్టుకుందని తెలిపాడు హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి. “కిశోర్ కు మంచి భవిష్యత్ ఉంది. అతడు అద్భుతంగా ఆడుతున్నాడు. ముంబై జట్టులో మిచెల్ శాంట్నర్, పంజాబ్ కింగ్స్ తరఫున హర్‌ప్రీత్ బ్రార్ మంచిగా ఆడుతున్నారు. ఇక సాయి కిశోర్ అద్భుతం. మెగా వేలంలో అతడిని కొనుగోలు చేసేందుకు బాగా ప్రయత్నించాం. చాలా దగ్గరి వరకు వెళ్లాం. అతడు మా జట్టులో ఉండాలని కోరుకున్నాం. పరిమిత ఓవర్ల క్రికెట్ లో మంచి బౌలర్‌కు కావాల్సిన అన్ని లక్షణాలు ఆయనలో ఉన్నాయి. అతడు చాలా ధైర్యంగా ఆడతాడు. బంతిని బాగా తిప్పగలిగే సామర్థ్యం ఉంది. పేస్ మార్చగలిగే సామర్థ్యం ఉంది. ఇతడు ఆడే విధానం.. ఇతర స్పిన్నర్లుకు ఓ టెంప్లెట్ సెట్ చేస్తుంది. పోటీ పడి మరీ ఎలా విజయం సాధించొచ్చో అతడు చూపించగలడు. మంచి బ్యాటింగ్ పిచ్‌లపై కూడా అతడు మంచి ప్రదర్శన చేశాడు,” అని వెట్టోరీ పేర్కొన్నాడు.ఏప్రిల్ 6న గుజరాత్ టైటాన్ వర్సెస్ హైదరాబాద్ జట్టు మధ్య జరిగిన మ్యాచులో కిశోర్.. నితీశ్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్ వికెట్లు తీశాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో 24 పరుగులే ఇచ్చాడు. దీని గురించి వెట్టోరీ మాట్లాడుతూ.. “అతడు హైదరాబాద్ కు వచ్చి మా జట్టుపై అద్భుతంగా, అసాధారమైన బౌలింగ్ చేశాడు. అతడు అద్భుతంగా రాణిస్తున్నాడని నేను అనుకుంటున్నాను.” అని వెట్టోరి అన్నాడు. కాగా, వేలంలో గుజరాత్ టైటాన్స్.. రైట్ టు మ్యాచ్ కార్డ్ ఉపయోగించి కిశోర్ ను రూ.2 కోట్లకు దక్కించుకుంది.

.......

## ‘మాడ్రిడ్’లో జొకోవిచ్‌కు షాక్



మాడ్రిడ్: కెరీర్‌లో 100వ టైటిల్‌పై గురిపెట్టిన టెన్నిస్ స్టార్ నొవాక్ జొకోవిచ్‌కు మాడ్రిడ్ ఓపెన్‌లో చుక్కెదురైంది. ఈ సెర్బియా యోధుడు అనూహ్యంగా ఆరంభ రౌండ్లోనే కంగుతిన్నాడు. ఇటలీకి చెందిన 44వ ర్యాంకర్ మ్యాటో అర్నాల్డి 5-3, 6-4తో 4వ సీడ్ జొకోవిచ్‌కు షాకిచ్చి సంచలనం సృష్టించాడు. ఇటీవలి కాలంలో వరుసగా విఫలమవుతున్న 37 ఏళ్ల జొకోవిచ్.. ఆరంభ మ్యాచ్‌లో ఓడడం గత ఐదు ఈవెంట్లలో అతనికిది నాలుగోసారి కావడం గమనార్హం.

## ఎలైట్ లిస్ట్‌లో రోహిత్, విరాట్ సరసన ధోనీ



చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ మరో అరుదైన ఘతన సాధించాడు. ఇప్పటికే కెరీర్‌లో అనేక రికార్డులు సృష్టించి ధోనీ తాజాగా మరో మైలురాయి అందుకున్నాడు. శుక్రవారం చెపాక్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో బరిలోకి దిగిన మహీ ఎలైట్ లిస్ట్‌లో తన పేరు లిఖించుకున్నాడు. ధోనీ తన కెరీర్‌లో 400వ టీ20 మ్యాచ్ ఆడుతున్నాడు. సన్‌రైజర్స్‌తో పోరుతో ధోనీ టీ20ల్లో 400 మ్యాచ్‌ల్లో బరిలో దిగిన ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే పొట్టి ఫార్మాట్లో ఈ మైలురాయి అందుకున్న నాలుగో భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఈ లిస్ట్‌లో టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ అత్యధికంగా 456 మ్యాచ్‌లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. కాగా, 2006లో సౌతాఫ్రికా మ్యాచ్‌తో టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత ఏడాదే భారత్‌కు టీ20 వరల్డ్‌కప్ అందిచిన భారత తొలి కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. అంతేకాకుండా ఐపీఎల్‌లో చెన్నైకు కెప్టెన్‌గా వ్యవహరించిన ధోనీ ఐదుసార్లు (2010, 2011, 2018, 2021, 2023) ఛాంపియన్‌గా నిలిపాడు. అంతర్జాతీయ టీ20ల్లో 98 మ్యాచ్‌లు ఆడిన ధోనీ 1617 పరుగులు చేశారు. ఇక ఐపీఎల్ కెరీర్‌లో 273 మ్యాచ్‌లు పూర్తి చేసుకన్నాడు. ఇందులో 137.67 స్ట్రైక్ రేట్‌తో 5383 పరుగులు చేశాడు. ఇందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక మ్యాచ్ విషయానికొస్తే, సన్‌రైజర్స్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. చెన్నై నిర్దేశించిన 155 పరుగుల టార్గెట్‌ను ఎస్ఆర్‌హెచ్ 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇషాన్ కిషన్ (44), కమిందు మెండీస్ (32), అనికేత్ వర్మ (19), నితీశ్ కెడ్డి (19) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన చెన్నై 19.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటైంది. హర్షల్ పటేల్ 4 వికెట్లతో సత్తా చాటాడు. కమిన్స్, ఉనాద్కత్‌తు చెరో 2, షమీ, మెండీస్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

## ఐపీఎల్‌లో 300 పరుగులు సాధించవచ్చు

### కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్ రింకూ సింగ్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 44వ మ్యాచ్‌కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ డాషింగ్ బ్యాటర్ రింకూ సింగ్ ఓ కీలక ప్రకటన చేశాడు. ఐపీఎల్‌లో 300 పరుగులు సాధించవచ్చని ఈ స్టార్ ఆటగాడు చెప్పుకొచ్చాడు. ఇది కాకుండా రింకూ సింగ్ తన బ్యాటింగ్ స్థానం గురించి కూడా వెల్లడించాడు. జియో హాట్‌స్టార్‌తో జరిగిన ప్రత్యేక సంభాషణలో జెన్ బోల్డ్ స్టార్ రింకూ సింగ్ ఫినిషర్‌గా తన పాత్ర గురించి మాట్లాడాడు. రింకూ సింగ్ ఎంఎస్ ధోని నుంచి నేర్చుకున్న దాని గురించి కూడా చెప్పుకొచ్చాడు.తాను సాధారణంగా 5 లేదా 6వ స్థానంలో బ్యాటింగ్ చేస్తానని చెప్పాడు. దానికి అలవాటుపడినట్లు రింకూ సింగ్ చెప్పుకొచ్చాడు. తాను ఫిట్‌నెస్‌పై చాలా శ్రద్ధ చూపుతానని తెలిపాడు. ఎందుకంటే ఐపీఎల్‌లో 14 మ్యాచ్ లు ఉన్నాయని.. ఈ క్రమంలోని శరీరాన్ని కాపాడుకోవడం, బాగా కోలుకోవడం తన బాధ్యత అని పేర్కొన్నాడు. మహీ భాయ్ తో తరచుగా మాట్లాడుతుంటానని.. ధోని ప్రశాంతంగా ఉండి మ్యాచ్ పరిస్థితికి అనుగుణంగా ఆడమని చెబుతాడన్నాడు. ఆండ్రీ రస్సెల్ వంటి సీనియర్ ఆటగాళ్ల నుంచి నేర్చుకోవడం ద్వారా బ్యాటర్ గా తాను ఎలా అభివృద్ధి చెందుతున్నానో కూడా రింకూ సింగ్ చెప్పుకొచ్చాడు. రింకూ సింగ్ జట్టు 300 పరుగుల మార్కును దాటే అవకాశాలు కూడా ఉన్నాయని అన్నాడు. ఐపీఎల్ ఎలా అభివృద్ధి చెందిందో చెప్పడానికి గత విజయవంతమైన ఛేజింగ్‌లను రుజువుగా పేర్కొన్నాడు. ఐపీఎల్‌లో ఆడటం మొదలుపెట్టినప్పటి నుంచి రస్సెల్ ను చూసి నేర్చుకుంటున్నానని.. అతడిని దగ్గరగా గమనిస్తానని చెప్పాడు. ముఖ్యంగా చివరి ఓవర్లో రస్సెల్ ఎలా బ్యాటింగ్ చేస్తాడో, శక్తిని ఉత్పత్తి చేయడానికి తన శరీరాన్ని ఎలా ఉపయోగిస్తాడో చూసి నేర్చుకున్నానని చెప్పాడు. ఐపీఎల్ 300 పరుగులు కూడా సాధ్యమయ్యే స్థాయికి చేరుకుందన్నాడు. గత ఏడాది పంజాబ్ 262 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిందని చెప్పాడు. ఈ సీజన్‌లో అన్ని జట్లు బలంగా ఉన్నాయని.. ఎవరైనా 300 పరుగులు చేరుకోవచ్చని చెప్పాడు. ఐపీఎల్ 2025 సీజన్ లో భాగంగా 44వ మ్యాచ్ లో కేకేఆర్ పంజాబ్ కింగ్స్ తో తలపడుతోంది. ఈ రోజు(ఏప్రిల్ 26) కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో పంజాబ్ కింగ్స్ ఇప్పటివరకు గొప్ప ఫామ్ లో ఉంది. అదే సమయంలో అజింక్య రహానే కెప్టెన్సీలోని కేకేఆర్ గత కొన్ని మ్యాచ్‌లలో ఓటమిని చవిచూసింది.

## రెండో స్థానంలో ప్రజ్ఞానంద

వార్సా: గ్రాండ్ చెస్ టూర్ పోలెండ్ అంచె..ర్యాపిడ్ రౌండ్‌లో భాగంగా తొలిరోజు మూడు రౌండ్లు ముగిసే సరికే భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద (4) సంయు క్తంగా రెండో స్థానంలో నిలిచాడు. మొత్తం 10 మంది తలపడుతున్న ఈ టోర్నీలో శనివారం తొలి రౌండ్‌లో లగ్రావ్‌పై, రెండో గేమ్‌లో సహచరుడు అరవింద్ చిదంబరంపై గెలిచిన ప్రజ్ఞానంద..మూడో రౌండ్‌లో డానియల్ చేతిలో ఓడాడు. అరవింద్ చిదంబరం (3) సంయుక్తంగా నాలుగో స్థానంలో ఉన్నాడు.



## దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌కు నామినేట్ అయిన కిరణ్ అబ్బవరం సినిమా




నటుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'క', దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌కు నామినేట్ అయింది. ఉత్తమ చిత్రం విభాగంలో ఈ చిత్రం నామినేట్ అయినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ నెలాఖరున ఢిల్లీలో జరగనున్న వేడుకల్లో విజేతలకు పురస్కారాలను అందజేయనున్నారు.గత ఏడాది అక్టోబర్ 31న విడుదలైన 'క' చిత్రం, చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. సుజీత్, సందీప్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయన్ సారిక కథానాయికగా నటించారు. కిరణ్ అబ్బవరం సొంత బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రాన్ని చింతా గోపాలకృష్ణ నిర్మించారు. ఈ చిత్రం, కిరణ్ అబ్బవరం కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది



### వైష్ణవి చైతన్య న్యూ ట్రెండ్..

## స్లిమ్ అండ్ స్టైలిష్!

యూట్యూబ్ వెబ్ సిరీస్‌ల నుంచి సినీ ఇండస్ట్రీ వరకు వైష్ణవి చైతన్య తనదైన గుర్తింపు సంపాదించుకుంది. తొలి దశలో చిన్న పాత్రలతో ప్రయాణం మొదలుపెట్టిన ఈ బ్యూటీ, "బేబి" సినిమా సక్సెస్‌తో యువతలో క్రేజ్ ను సంపాదించుకుంది. చిన్న వయసులోనే మంచి నటనతో పాటు స్టైలిష్ ప్రెజెన్స్ చూపిస్తూ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. ఇటీవల వైష్ణవి తన కొత్త ఫోటోషూట్ ను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసింది. బ్రౌన్ కలర్ ఫిటెడ్ గౌన్ ధరించిన ఆమె లుక్ ఫ్యాన్స్ ను కట్టిపడేసింది. సింపుల్ అయినా కూడా క్లాస్ టచ్ ఉన్న ఈ డ్రెస్‌తో వైష్ణవి అందాన్ని మరింత హైలైట్ చేసింది. పొడవైన జుట్టుతో స్టైలిష్ హేయర్ డిజైన్, మేకప్ లుక్ ఈ ఫోటోలకు స్పెషల్ టచ్ ఇచ్చాయి. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ ఫోటోల్లో వైష్ణవి క్యాజువల్ పోస్టులే కాకుండా తనలో ఉన్న కాన్ఫిడెన్స్ ను కూడా చూపించింది. సాధారణమైన స్టూడియో బ్యాక్‌డ్రాప్ లో షూట్ చేసినా, లైట్ మరియు షేడో ప్లే వలన ఫోటోలకు కొత్త లుక్ వచ్చింది. ఆమె పోజింగ్ స్టైల్ చూసి ఫ్యాన్స్ "నెక్స్ట్ లెవెల్ స్టార్" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. వైష్ణవి కెరీర్ పరంగా కూడా నెక్స్ట్ స్టేజ్ కి వెళ్లే ప్రయత్నాలు చేస్తోంది. కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ అవకాశాలు వరుసగా వస్తున్నాయి. ఆమె కెరీర్ లో "బేబి" తర్వాత భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. గ్లామర్ మిక్స్ చేసిన క్యారెక్టర్‌లకు కూడా సిద్ధమవుతూ, ఓల్డ్ స్కూల్ నుండి మోడర్న్ స్టైల్ లోకి మారుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇక ఈ తాజా ఫోటోషూట్ చూస్తే, వైష్ణవి నటన మాత్రమే కాదు, ఫ్యాషన్ ప్రపంచంలోనూ తనదైన స్టైల్ సెట్ చేసుకుంటోంది అనిపిస్తోంది.





## యానిమల్ బ్యూటీ అప్పుడే బోర్ కొట్టేసిందా..?

ఏడెనిమిది ఏళ్ల క్రితం మామ్, పోస్టర్ బోయ్స్ సినిమాలతో తెరంగేట్రం చేసింది బాలీవుడ్ భామ త్రిప్తి డిమ్రి. కెరీర్ లో తనకు వచ్చిన అవకాశాలు చేస్తూ వచ్చింది. ఐతే ఎప్పుడైతే యానిమల్ సినిమా వచ్చిందో ఆ సినిమాతో అమ్మడి ఫేట్ మారిపోయింది. అంతకుముందు త్రిప్తిని గుర్తు పట్టని వారు కూడా త్రిప్తి కనిపిస్తే చాలు ఫోటోల కోసం ఎగబడుతున్నారు. యానిమల్ సినిమా ఇచ్చిన ఐడెంటిటీ అంతా ఇంతా కాదు అంటూ త్రిప్తి చాలా ఇంటర్వ్యూస్ లో చెప్పుకొచ్చింది. యానిమల్ క్రేజ్ తో త్రిప్తికి బాలీవుడ్ లో మరికొన్ని ఛాన్స్ లు వచ్చాయి. ఈ రెడేళ్లలో అమ్మడు హిందీలో నాలుగైదు సినిమాలు చేసింది. యానిమల్ సినిమాలో జోయా పాత్రలో త్రిప్తి ఆడియన్స్ ని మంత్రి ముగ్దుల్ని చేసింది. ఆ క్రేజ్ తో కొన్నేళ్ల పాటు బాలీవుడ్ లో తన హవా కొనసాగిస్తుందని అనుకున్నారు కానీ మూడు నాలుగు సినిమాలకే అమ్మడి పని అయిపోయింది. లాస్ట్ ఇయర్ త్రిప్తి బ్యాడ్ న్యూజ్, విక్కీ విద్యా కా ఓ వాలా వీడియో, భూమ్ భూలియా 3 సినిమాల్లో నటించింది. ఈ సినిమాల్లో కూడా త్రిప్తి గ్లామర్ ట్రీట్ తో అదరగొట్టింది. కానీ యానిమల్ లో వచ్చిన క్రేజ్ మాత్రం రాబట్టలేకపోయింది. ప్రస్తుతం అమ్మడు దఢక్ 2 తో పాటు మరో సినిమా చేస్తుంది. ఈ సినిమాల మీదే తన హోప్స్ అన్నీ పెట్టుకుంది త్రిప్తి డిమ్రి. యానిమల్ టైం లో సౌత్ నుంచి ముఖ్యంగా టాలీవుడ్ నుంచి త్రిప్తికి ఆఫర్లు రావడం ఖాయమని అనుకున్నారు. ఒకటి రెండు సినిమాల్లో హీరోయిన్ గా డిస్కషన్స్ కూడా జరిగాయని టాక్. ఐతే త్రిప్తి తెలుగు ఎంట్రీ ఇవ్వకముందే మళ్లీ కెరీర్

## 'మయసభ' వార్తల్లో నిజం లేదు

### : నాగ చైతన్య టీమ్



అక్కినేని నాగ చైతన్య, విలక్షణ దర్శకుడు దేవ కట్టా కాంబినేషన్‌లో 'మయసభ' అనే పొలిటికల్ డ్రామా తెరకెక్కనుందని, అందులో చైతన్య నటించనున్నారని గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తల్లో ఎంతమాత్రం నిజం లేదని ఆయన బృందం స్పష్టం చేసింది. ఈ మేరకు ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది.ఈ వార్తలు పూర్తిగా అవాస్తవమని, సదరు ప్రాజెక్టుతో నాగ చైతన్యకు ఎలాంటి సంబంధం లేదని ఆయన టీమ్ తేల్చి చెప్పింది. ప్రస్తుతం నాగ చైతన్య తన పూర్తి దృష్టిని '%చీజ%24' (వర్కింగ్ టైటిల్) అనే చిత్రంపైనే కేంద్రీకరించారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అభిమానులు, మీడియా మిత్రులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. చిత్రానికి కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తున్నారు. 'విరూపాక్ష'తో మంచి విజయాన్ని అందుకున్న దండు, ఈ చిత్రాన్ని ఒక భారీ మిస్టికల్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై ప్రముఖ నిర్మాతలు బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన సినిమా కాన్సెప్ట్ పోస్టర్ ఆసక్తిని రేకెత్తించింది. పురాణాల ఛాయలతో కూడిన సాహసోపేతమైన పాత్రలో చైతన్య కనిపించనున్నట్లు పోస్టర్ సూచిస్తోంది.

ఈ చిత్రానికి 'కాంతార', 'విరూపాక్ష' ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. 'లాపతా లేడీస్' చిత్రంతో గుర్తింపు పొందిన యువ నటుడు స్పర్శ్ శ్రీవాస్తవ ఇందులో ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక కథానాయికగా మీనాక్షి చౌదరి నటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్టుతో నాగ చైతన్య సరికొత్త అవతారంలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.

## యంగ్ హీరోకు మెగా ఛాన్స్?



టాలీవుడ్‌లో ఇప్పుడు అందరి చూపులు మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో తెరకెక్కబోయే సినిమాపై ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలుపెడతారా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమా క్యాస్టింగ్ విషయంలో తాజాగా ఓ ఆసక్తికరమైన వార్త వినిపిస్తోంది. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవిని ఢీకొనే విలన్ పాత్రను పవర్‌ఫుల్‌గా డిజైన్ చేశాడట అనిల్ రావిపూడి. దీంతో ఈ పాత్రలో నటించేందుకు యంగ్ హీరో కార్తికేయ అయితే బాగుంటుందని చిత్ర యూనిట్ భావిస్తోందట. గతంలోనూ ఒకటి, రెండు చిత్రాల్లో విలన్‌గా తన సత్తా చాటాడు ఈ యంగ్ హీరో. దీంతో ఇప్పుడు ఈ హీరోకు మెగా ఛాన్స్ దక్కే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు చిత్ర వర్గాల టాక్. ఇక ఈ సినిమాకు భీమ్స్ సంగీతం అందిస్తుండగా షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ప్రొడ్యూస్ చేయనున్నారు.



## నాని కోసం మరోసారి సింగర్‌గా మారిన అనిరుధ్

%నాని హీరోగా.. శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ సినిమా 'హిట్-3'. ఈ సినిమాలో కెజిఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో మునుపెన్నడూ లేని విధంగా పూర్తి వాయిలెంట్ పోలీస్ పాత్రలో నాని కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి మరో అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా నుంచి 'తను' అనే పాటని చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ పాటకి మిక్కీ జె మేయర్ సంగీతం అందించగా.. ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ పాడటం విశేషం.గతంలో నాని నటించిన 'గ్యాంగ్ లీడర్', 'జెర్సీ' సినిమాలకు అనిరుధ్ సంగీత దర్శకుడిగా పని చేశారు. త్వరలో విడుదల కానున్న నాని మరో సినిమా 'ప్యారడైజ్'కి కూడా ఇతనే సంగీతం అందిస్తున్నాడు. అయితే ఈ పాట పాడటానికి అనిరుధ్ ఒక రూపాయి కూడా రెమ్యూనరేషన్ తీసుకోలేదని టాక్ వినిపిస్తోంది. నానితో ఉన్న బాండింగ్ వల్లే అనిరుధ్ పాట పాడటానికి డబ్బులు తీసుకోలేదట. ఇక వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై తెరకెక్కిన ఈ సినిమా మే 1వ తేదీన విడదల కానుంది.

## విజయ్ దేవరకొండ నుంచి అల్లు అర్జున్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్..

### 'స్వీట్ బ్రదర్' అంటూ స్పందించిన బన్నీ




పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ కలిగిన టాలీవుడ్ స్టార్ హీరోలు అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ. ఈ ఇద్దరూ ఇప్పటికే పలు సందర్భాల్లో ఒకరిపై మరొకరు తమ అభిమానాన్ని చాటుకున్నారు. తాజాగా ఈ ఇద్దరు స్టార్లు మరోసారి వార్తల్లో నిలిచారు. విజయ్ దేవరకొండ ఇటీవల హైదరాబాద్‌లో తన బ్రాండ్ అయిన 'రౌడీ' స్టోర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్‌కు చెందిన ప్రత్యేకమైన డ్రెస్సులు, అలాగే ఆయన పిల్లల కోసం మినీ బర్గర్లను గిఫ్ట్‌గా పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను అల్లు అర్జున్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశారు. "మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్" అంటూ స్పందించారు.కాగా, బన్నీకి రౌడీబాయ్ గిఫ్ట్ పంపించడం ఇది మొదటిసారి కాదు. గతంలో 'పుష్ప 2' విడుదల సందర్భంగా కూడా 'పుష్ప' పేరుతో ప్రత్యేకమైన టీషర్టులను ఐకాన్‌స్టార్‌కు గిఫ్ట్‌గా పంపిన విషయం తెలిసిందే. వాటిని స్వీకరించిన బన్నీ అప్పట్లో కూడా సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ... "నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు కృతజ్ఞతలు" అని పోస్ట్ చేశారు. దీనికి విజయ్ కూడా "లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయి" అని ప్రేమపూర్వకంగా స్పందించారు.

ఇక, ఈ ఇద్దరు స్టార్లు తమతమ భారీ ప్రాజెక్టులతో ప్రస్తుతం బిజీగా ఉన్న విషయం తెలిసిందే.